తెలుగు దినపత్రిక

ప్రభాత jayabheridaily.com

# జయభేరి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

సంపుటి : 01
సంచిక : 124


పేజీలు : 6
వెల : 4

మల్కాజిగిరి

మంగళవారం, 21-11-2023

నేను సైతం
ప్రపంచాబ్జపు
తెల్లరేకై పల్లవిస్తాను!

నేను సైతం
భువన భవనపు
బావుటానై
పైకి లేస్తాను!



...శ్రీశ్రీ

## జయభేరి అక్షర తూటా



పేట పంచాయతీ ముప్పేట ముంచేస్తుంది..

దాడులు, నరకడాలు గుండాయిజం, రౌడీయిజం
ఇప్పుడు పేటలో సర్వసాధారణం అయిపోతుంది...

ఒకనాడు సూర్యాపేట ఎలా ఉండే ....
ఇవాల్టి సూర్యాపేట ఎలా ఉందో
ఎవరికి వారే అంచనా వేసుకోవాలి..!?

అయినా మూడుసార్లు మంత్రి కాకపోతే
నిదుర ఎట్ల పడతది చెప్పు...

ఎంతైనా తెలంగాణ ఉద్యమంలో పోరాడిన వాళ్లాయే గా
మాత్రం పట్టు ఉండాలి..
కానీ అలా జరగడం బాధాకరం..
ఎన్నికల సమయంలో ఇలా జరగడం క్షమించరాని నేరం...

అది ఎవరికైతే ఏంది!? అది ఎవరైతే ఏంది..!?

...కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్

మీ మాటల తూటాలను మాకు పంపండి...
మా 'జయభేరి అక్షర తుటా' తో జతవుతుంది.
+91 9391 544 889


'జయభేరి' కౌంటర్ విత్ కడారి కామెంట్స్ ... 2 లో





## రక్తపు మరకలలో

2 లో



## పూణెలో రొమాన్స్ స్కాం

2 లో



2 లో

# మేము చేసిన అభివృద్ధి మీ కళ్లముందే

### భారీ మెజారిటీతో బండారి లక్ష్మారెడ్డిని గెలిపించి అసెంబ్లీకి పంపించండి

అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. ఇక్కడికి విచ్చేసిన మీ అందరిని చూస్తుంటే ఏ పోటీ లేకుండానే ఎలక్షన్ అయిపోయినట్లుగా కనబడుతుంది. గడిచిన ఐదు సంవత్సరాలలో ఉప్పల్ నియోజకవర్గంలో మంచినీళ్లు, రోడ్లు, చెయ్యాల్సిన అభివృద్ధి కార్యక్రమాలన్నీ చేస్తున్నాం. ఇంకా చెయ్యాల్సిన పనులు చాలా ఉన్నాయి. 30 తారీఖు మీరందరూ ఓటింగ్ లో పాల్గొని కారు గుర్తుకు ఓటేసి, అభ్యర్థి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతున్నాను. మేము చేసిన అభివృద్ధి మీ కళ్లముందే స్కై వాక్ రూపంలో కనపడుతుంది. మెట్రోని ఈసీఐఎల్ కాప్ర దాక తీసుకుపోవాల్సిన అవసరం ఉంది. తప్పకుండా తీసుకెళ్తాము. డ్రైనేజీ వ్యవస్థని మంచిగా చేసుకోవాల్సిన అవసరం ఉంది అది కూడా తప్పకుండా చేస్తాము. ఉప్పల్లో ఉండే పారిశ్రామిక వాడల వారందరికీ 24గంటలు కరెంట్ ఇవ్వడం వల్ల సంపూర్ణంగా ఉత్పత్తి జరుగుతుంది.



# గిరిజనుల భూములు ఆంఫట్

సీఎం దత్తత గ్రామంలో మల్లన్న భూబాగోతం..?
బీఆర్ఎస్ అనుచరులతో కలిసి లిటికేషన్ భూములే టార్గెట్..
శామిర్ పేట్ పోలీస్ స్టేషన్లో మల్లారెడ్డి పై ఫిర్యాదు 3 లో



## బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థులపై దాడి

2 లో

అప్రజాస్వామికం

## తమిళనాడు గవర్నర్ పై సుప్రీంకోర్టు సీరియస్



జయభేరి, న్యూఢిల్లీ నవంబర్ 20

తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవిపై సుప్రీంకోర్టు సీరియస్ అయ్యింది. రాష్ట్ర అసెంబ్లీ పాస్ చేసిన బిల్లులను ఎందుకు క్లియర్ చేయలేదని అడిగింది. మూడేళ్లుగా గవర్నర్ ఏం చేస్తున్నారని ప్రశ్నించింది. 2020 నుంచి బిల్లులు పెండింగ్లో ఉన్నాయని, మూడేళ్ల నుంచి ఆయన ఏం చేస్తున్నారని సుప్రీం అడిగింది. ఇటీవల గవర్నర్ రవి తిప్పి పంపిన 10 బిల్లులను మళ్లీ రాష్ట్ర అసెంబ్లీలో పాస్ చేశారు. సీఎం స్టాలిన్ ప్రత్యేక సమావేశంలో ఆ బిల్లులకు మళ్లీ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. దాంట్లో రెండు అన్నాడీఎంకే సర్కార్ సమయంలో పాస్ చేశారు.తమిళనాడుతో పాటు పంజాబ్, కేరళ రాష్ట్రాలు దాఖలు చేసిన పిటీషన్లపై ఇవాళ సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఆ సమయంలో తమిళనాడు గవర్నర్ వైఖరిని ప్రశ్నించారు. అసెంబ్లీలో మళ్లీ బిల్లులను పాస్ చేశారని, గవర్నర్కు పంపారని, ఆయన ఏం చేస్తారో చూద్దామని కోర్టు పేర్కొన్నది. ఈ కేసును మళ్లీ డిసెంబర్ ఒకటో తేదీకి వాయిదా వేశారు.

## హంగ్ లో కింగ్ మారిన కమల వ్యూహం



జయభేరి, హైదరాబాద్, నవంబర్ 20 :

రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం ఊపందుకున్నది. ప్రధాన పార్టీల జాతీయ, రాష్ట్రస్థాయి నేతలు నియోజకవర్గాలను చుట్టేస్తున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ చావో రేవో అన్నట్లుగా బరిలో ఉన్నాయి. కానీ బీజేపీ మాత్రం కాస్త నింపాదిగానే ఉంది. దీనికి కారణం బీజేపీ వ్యూహాలు వేరేగా ఉండటమే. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు మిగతా 4 లో

## బర్రెలక్క పాపులారిటీ మామూలుగా లేదు

2 లో



jayabheridaily.com
ప్రభాత జయభేరి

▶▶ మొదటిపేజీ తరువాయి

## మేము చేసిన అభివృద్ధి మీ కళ్లముందే

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపుకు మద్దతుగా, సోమవారం సాయంత్రం 5గంటలకు ఉప్పల్ రింగ్ రోడ్ లో కేటీఆర్ రోడ్ షో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి, ఎన్నికల ఇన్చార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి తాడూరి శ్రీనివాస్, కార్పొరేటర్లు శాంతి సాయిజెన్ శేఖర్, బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, పలువురు డివిజన్ ప్రెసిడెంట్లు, ముఖ్య నాయకులు, మహిళా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఉప్పల్ రోడ్డు షో కి విచ్చేసిన సోదర సోదరీమణులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు.. అందరికీ నమస్కారాలు. మీ అందర్నీ చూస్తుంటే ఉప్పల్లో గెలిచిపోయామనిపిస్తుంది. బండారి లక్ష్మారెడ్డి నాయకత్వంలో ఈరోజు అందరూ సమిష్టిగా పని చేస్తున్నారు. ఇక్కడికి విచ్చేసిన మీ అందరిని చూస్తుంటే ఏ పోటీ లేకుండానే ఎలక్షన్ అయిపోయినట్లుగా కనబడుతుంది. గడిచిన ఐదు సంవత్సరాలలో ఉప్పల్ నియోజకవర్గంలో మంచినీళ్లు, రోడ్లు, చెయ్యాల్సిన అభివృద్ధి కార్యక్రమాలన్నీ చేస్తున్నాం. ఇంకా చెయ్యాల్సిన పనులు చాలా ఉన్నాయి. 30 తారీఖు మీరందరూ ఓటింగ్ లో పాల్గొని కారు గుర్తుకు ఓటేసి, అభ్యర్థి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతున్నాను. మేము చేసిన అభివృద్ధి మీ కళ్లముందే స్కై వాక్ రూపంలో కనపడుతుంది. మెట్రోని ఈసీఐఎల్ కాప్ర దాక తీసుకుపోవాల్సిన అవసరం ఉంది. తప్పకుండా తీసుకెళ్తాము. డ్రైనేజీ వ్యవస్థని మంచిగా చేసుకోవాల్సిన అవసరం ఉంది అది కూడా తప్పకుండా చేస్తాము. ఉప్పల్లో ఉండే పారిశ్రామిక వాడల వారందరికీ 24గంటలు కరెంట్ ఇవ్వడం వల్ల సంపూర్ణంగా ఉత్పత్తి జరుగుతుంది. వారికి ఇంకా కొన్ని మంచి కార్యక్రమాలు రూపొందించబోతున్నాం. డిసెంబర్ 3 తర్వాత, కెసిఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత, నాలుగు కొత్త కార్యక్రమాలు మొదలు పెడుతున్నాము. అవన్నీ కూడా డిసెంబర్ 3 తారీకు తర్వాత లక్ష్మారెడ్డి గెలిచాక ఆ కొత్త కార్యక్రమాలు మొదలు పెడతాము. మొదటిది సౌభాగ్య లక్ష్మి కార్యక్రమం. 18 ఏండ్లు నిండిన మహిళలందరికీ నెలకు 3వేల రూపాయల భృతి ఇచ్చే కార్యక్రమం. అదేవిధంగా తెల్ల రేషన్ కార్డు ఉన్నవారందరికీ సన్న బియ్యం ఇచ్చే కార్యక్రమం. అదేవిధంగా కేసీఆర్ బీమా అనే కార్యక్రమం. ఇవన్నీ గెలిచిన తర్వాత అమలు చేస్తాము. ఉప్పల్లో డెవలప్మెంట్ జరగాలన్నా, ఐటీ కంపెనీలు రావాలన్నా, మన రహదారులు బాగుపడాలన్నా, కెసిఆర్ నాయకత్వంలో బాగుపడతాయి తప్ప అల్లాటప్ప నాయకుల వల్ల కాదు. 30 వ తారీఖు నాడు తప్పకుండా ఓటింగ్లో పాల్గొనండి. కారు గుర్తుకు ఓటెయ్యండి, భారీ మెజారిటీతో బండారి లక్ష్మారెడ్డిని గెలిపించి అసెంబ్లీకి పంపించండి.

## బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థులపై దాడి

ఆదివారం రాత్రి సూర్యాపేట నియోజకవర్గ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్, జడ్చర్ల ఎమ్మెల్యే అభ్యర్థి శివకుమార్ పై జరిగిన దాడులను తుంగతుర్తి బీఎస్పీ నియోజకవర్గ కార్యదర్శి కొండగడుపుల నవీన్ ఖండించారు. బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థుల పై దాడి యావత్ తెలంగాణ బహుజనుల పై జరిగిన దాడి అని మాట్లాడారు. రాక్షసత్వం గా వట్టే జానయ్య యాదవ్ పైకి గొడ్డల్లతొ, కత్తులతో దాడికి పాల్పడిన రౌడీలను అరెస్ట్ చెయ్యకుండా, పోలీస్ యంత్రాంగం కొమ్ముకాస్తుండడం విచారకరం అన్నారు. సూర్యాపేట జిల్లా ఎస్పీ బిఆర్ఎస్ కార్యకర్తగా వ్యవహరిస్తున్నారన్నారు. పర్మిషన్ తీసుకొని మీరు మాకు భద్రత కల్పించండి అని వేడుకున్నా పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. వట్టే జానయ్య యాదవ్ కి ప్రభుత్వం భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. దాడికి పాల్పడిన దుండగులను వెంటనే అరెస్ట్ చేసి, రౌడీ షీటర్ గా నమోదు చెయ్యాలని అన్నారు. రాజ్యాంగ బద్దంగా, ప్రజాస్వామిక బద్దంగా ఎన్నికల ప్రచారం చెయ్యకుండా శివకుమార్ ని అడ్డుకోవడం కెసిఆర్ నియంత పాలనకు నిదర్శనం అన్నారు. మా బహుజనుల పై దాడులకు పాల్పడితే ఉపేక్షించేది లేదని అన్నారు.

## బర్రెలక్క పాపులారిటీ మాములుగా లేదు

బర్రెలక్క ఇనస్పిరేషన్తో ఓ పాటను కూడా రాసి సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. దీంతో ఈ పాట కూడా దుమ్ము రేపుతోంది. బర్రెలక్క ధైర్యం చూడరా.. పాలకులకు బుద్ధి చెప్పరా అంటూ సాగిన పాట ఇప్పుడు నెట్టింట్లో వైరల్ అవుతోంది.హాయ్ ఫ్రెండ్స్..నేను మీ బర్రెలక్కను అంటూ నిత్యం సోషల్ మీడియా ద్వారా నెటిజన్లను, తన ఫాలోవర్లను పలకరిస్తుంది శిరీష. కేవలం ఒక్క వీడియోతో కేసీఆర్ సర్కార్కు చుక్కలు చూపించింది శిరీష. ఎంత చదివినా సర్టిఫికెట్లు మాత్రమే వస్తాయి.. నోటిఫికేషన్లు రావు.. అందుకే నేను మా అమ్మను అడిగి నాలుగు బర్రెలు కొనుక్కున్న.. రోజుకు రూ300 సంపాదన గ్యారెంటీ.. బంగారు తెలంగాణలో చదువుకోవడం కన్నా బర్రెలు కాసుకోవడం నయం అంటూ చేసిన వీడియో సంచలనంగా మారింది. ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన శిరీష దళిత బిడ్డ. ప్రభుత్వ పెద్దల ఆదేశాలతో పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టివేయించుకునేందుకు శిరీష కోర్టుల చుట్టూ తిరుగుతోంది. దీంతో విసిగిపోయిన శిరీష తాజాగా అసెంబ్లీ ఎన్నికల్లో నామినేషన్ వేసింది. దీంతో ఇప్పుడు సోషల్ మీడియాలో శిరీష మరింత ఫేమస్ అయింది. ఆడపిల్ల, దళిత బిడ్డ అయి ఉండి కూడా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్న తీరును సోషల్ మీడియాలో నిరుద్యోగులు, వివిధ పార్టీలన నేతలు వైరల్ చేస్తున్నారు.ఇక నామినేషన్ల ఉప సంహరణ పూర్తి కావడం, కొల్హాపూర్ బరిలో బర్రెలక్క నామినేషన్ ఉప సంహరించుకోకపోవడంతో ఇప్పుడు మీడియా దృష్టి అంతా ఆమెపై పడింది. శిరీష ఇంటర్వ్యూ కోసం యూట్యూబ్ చానెళ్లతోపాటు మెయిన్స్ట్రీం మీడియా కూడా శిరీష ఇంటికి క్యూ కడుతోంది. ఇంటర్వ్యూలతోపాటు తన ఇన్స్టాగ్రాం ఖాతాలో కూడా శిరీష ఒకటే విషయం చెబుతున్నారు. తాను ఎన్నికల్లో ప్రచారం చేసుకోలేనని, ప్రధాన పార్టీల అభ్యర్థులకు తగినట్లుగా ప్రచారం చేసేంత డబ్బు తనవద్ద లేదని చెబుతోంది. నిరుద్యోగులు, యువకులు ఆలోచించి ఓటు వేయాలని కోరుతోంది. దీంతో కోట్లు పెట్టినా రాని పబ్లిసిటీ.. ఇప్పుడు బర్రెలక్కకు వస్తోంది.ఇక బర్రెలక్క ఇనస్పిరేషన్తో ఓ పాటను కూడా రాసి సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. దీంతో ఈ పాట కూడా దుమ్ము రేపుతోంది. బర్రెలక్క ధైర్యం చూడరా.. పాలకులకు బుద్ధి చెప్పరా అంటూ సాగిన పాట ఇప్పుడు నెట్టింట్లో వైరల్ అవుతోంది. మరోవైపు కొల్హాపూర్ అభ్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఫ్రీ పబ్లిసిటీతోపాటు, యువత ఆలోచనలో పడడంతో ఓటర్లు ఎన్నికల నాటికి ఏం చేస్తారో అని ఆందోళన చెందుతున్నారు. శిరీష కొల్హాపూర్ అభ్యర్థుల గెలుపు ఓటములను మార్చడం ఖయం అని విశ్లేషకులు కూడా అంటున్నారు.ఇక శిరిష తండ్రి చిన్నప్పుడే వదిలేసి పోయాడు. దీంతో తల్లి తన ముగ్గురు ఆడపిల్లలను పోషిస్తోంది. చిన్న హోటల్ నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. ఇలాంటి శిరీష చిన్న వీడియో పెట్టినందుకు పోలీసులు కేసు పెట్టడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయిఇదిలా ఉంటే.. కొల్హాపూర్ బరిలో ఉన్న శిరీషకు ఎన్నికల సంఘం విజిల్ గుర్తు కేటాయించింది. ఇప్పుడు ఈ విజిల్ సౌండ్ అక్కడి నుంచి పోటీ చేస్తున్న మూడు ప్రధాన పార్టీటల అభ్యర్థులకు దడ పుట్టిస్తోంది. బీఆర్ఎస్ అభ్యర్థి హర్షవర్ధన్రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి జూపల్లి కృష్ణారావు ఆందోళన చెందుతున్నారు. ఈ రెండు పార్టీల అభ్యర్థులు లక్షల రూపాయలు ప్రచారం కోసం ఖర్చు చేస్తుంటే.. బర్రెలక్కకు మాత్రం ఫ్రీగా పబ్లిసిటీ వస్తోంది. సోషల్ మీడియాలో శిరీష పోస్టు చేస్తున్నవీడియోలకు నిత్యం వేల వ్యూస్ వస్తున్నాయి. అభ్యర్థుల సోషల్ మీడియా ఖాతాల్లో వారిని పలకరించిన వారే లేరు. వీరికి వెయ్యి వ్యూస్ కూడా రావడం లేదుఇక శిరీష పాపులారిటీ ఏ రేంజ్కు చేరిందటే.. ఆమె సోషల్ మీడియా ఫాలోవర్లు మిలియన్లకు చేరాయి. నిత్యం ఆమె పోస్టు చేస్తున్న వీడియోలపై వేల మంది స్పందిస్తున్నారు. తమకు ఓటు కొల్హాపూర్లే లేదని చాలా మంది బాధపడుతున్నారు. శిరీష గెలవాలని ఆకాంక్షిస్తున్నారు. కొల్హాపూర్ ఓటర్లంతా శిరీషను గెలిపించాలని నెటిజన్లు సూచిస్తున్నారు. ఫాలోవర్లంతా ఓటర్లు కాకపోవడంతో బాధపడుతున్నారు.ఇక ఎన్నికల్లో శిరీష ప్రభావం బీఆర్ఎస్ అభ్యర్థి హర్షవర్ధన్రెడ్డిపైనే పడుతుందని చాలా మంది అంటున్నారు. ఎందుకంటే.. ఆమె కోపమంతా బీఆర్ఎస్ ప్రభుత్వంపైనే. మరోవైపు పోలీసులు ఆమెపై కేసు నమోదు చేసినప్పుడు ఎమ్మెల్యే హర్షవర్ధన్రెడ్డి కనీసం మాట్లాడలేదు. కేసు కొట్టివేయించే ప్రయత్నం చేయలేదు. దీంతో బర్రెలక్కకు పడే ఓట్లలో మెజారిటీ బీఆర్ఎస్కు చెందినవే అవుతాయని విశ్లేషకులు అంటున్నారు.

### పెరుగుతున్న మద్దతు

సోషల్ మీడియా ద్వారా ప్రాచుర్యం పొంది తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కర్నె శిరీష అలియాస్ బర్రెలక్కకు మద్దతు పెరుగుతోంది. ఆమె ఎన్నికల ప్రచారం కోసం పుదుచ్చేరి ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు శనివారం రూ.లక్ష విరాళం పంపించారు. ఈ సందర్భంగా ఆమెకు తన అభినందనలు తెలిపారు. కులమతాలకు అతీతంగా యువత ఎన్నికల్లో పోటీ చేయాలని, డబ్బు, కానుకల ప్రభావం లేకుండా గెలవాలని ఆకాంక్షించారు. ఫలితం ఎలా వచ్చినా.. నిరుత్సాహపడొద్దని, బీఈడీ వంటి కోర్సులు చదువుకోవాలని, పోటీ పరీక్షలకు వెళ్లాలన్న ఆలోచన ఉంటే శిరీషకు తాను అండగా ఉంటానన్నారు. సోషల్ మీడియాలో ఎంతో చురుకుగా ఉండే శిరీష అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో బీకాం డిగ్రీ చేసింది. చదువుకున్నా ఉద్యోగం రాకపోవడంతో గేదెలు కాస్తుండటంతో బర్రెలక్కగా పేరుపొందింది.

కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్

# రక్తపు మరకలలో సూర్యాపేట జిల్లా?

**ఉమ్మడి రాష్ట్రంలో ప్రశాంతంగా జరిగిన ఎలక్షన్లు సొంత రాష్ట్రం లో ఎందుకు రక్తసిక్తంగా మారుతున్నాయి!? మంత్రి అనుచరులే దాడికి పాల్పడుతున్నారు అనే ఆరోపణలు జిల్లా నిండా వినపడుతున్న ఈ చర్యలకు ప్రేపించింది మంత్రి జగదీశ్ రెడ్డి నా!? రాష్ట్రం ఏర్పాటైన తర్వాత ముడవసారి అధికారంలోకి రావడానికి అధికార పార్టీ నేతలు ఎంతకైన తెగబడతారా!? రాజ్యాంగం మీద ప్రమాణం చేసి పాలను కొనసాగిస్తున్న నేతలు.. ప్రజల్లో నిలిచి గెలవడానికి ఎందుకు భయపడుతున్నారు!? అనే విషయాలపై 'జయభేరి' కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్ విశ్లేషణ..**



**జయభేరి, హైదరాబాద్ :**

సూర్యాపేట జిల్లా ఉమ్మడి నల్లగొండ నుంచి జిల్లా విభజనలో భాగంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత సూర్యపేట జిల్లాగా రూపాంతరం చెంది అభివృద్ధి దిశగా ముందుకు పోతోంది సూర్యాపేట జిల్లా.. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో తెలంగాణ రాష్ట్రం వచ్చిన దగ్గరనుంచి కమ్యూనిస్టులను పూర్తిగా నేలమట్టం చేసిన ఘనత సూర్యాపేట మంత్రి జగదీష్ రెడ్డికి దక్కుతుంది అనడం ఆయన మాటల్లోనే మనం విన్నాం... అభివృద్ధి సంక్షేమం ఉన్న, వాటి వెనక అవినీతి భూకబ్జాల ఆరోపణలు కూడా అంతే మోతాదులో ఉండడం ఈ జిల్లాలో నమ్మలేని నగ్న సత్యం..

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ప్రశాంతంగా జరిగిన ఎలక్షన్లు తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ఎలక్షన్లు అంటే పూర్తిగా ఆర్థిక లావాదేవీలతోటే కొనసాగేల చేయడం ఈ ఘనత అధికార పార్టీకే దక్కుతుంది.

**ఇదిలా ఉంటే...**

**ఆయనకు ఎడమ కుడి భుజంగా ఉన్న ఒట్టే జానయ్య, జగదీష్ రెడ్డి గెలుపు కోసం ఎంతో కృషి చేసిన వ్యక్తి... కాల గమనంలో ఒట్టే జానయ్యను పక్కన పెడుతుండడం, జానయ్యకు నచ్చలేదు అందుకే కాబోలు, 2023 ఎలక్షన్లో బిఎస్పి పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్లు దాఖలు చేశారు.. ఇంతవరకు బాగానే ఉన్న ఎవరి ప్రచారం వాళ్లు కొనసాగించుకుంటున్న నేపథ్యంలో ... దాడి సంఘటన.. రాయలసీమ ఫ్యాక్షనిజాన్ని సూర్యాపేట జిల్లాలో మంత్రి చూయిస్తున్నాడా!?**

అనే సందేహాలు నివృత్తి చేస్తున్నయి. ఒట్టే జానయ్య పై రెడ్డి వర్గానికి చెందిన ఒక యువకుడు కత్తితో దాడి చేయడానికి ప్రయత్నం చేయడం ఒట్టే జానయ్య ఒంటిపై రక్తసిక్తం కావడం తృటిలో ప్రాణాపాయం... క్షణాల్లో తప్పించుకోవడం క్షణంలో జరిగిపోయాయి... అంటే ఇది పూర్తిగా మంత్రి అనుచరుని వీరంగమే అంటూ ఆయా సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై ఇంతవరకు అధికార ప్రభుత్వ మంత్రిగారు ఒక కామెంట్ కూడా చేయలేదు... నిజానికి మంత్రి జగదీష్ రెడ్డి నాగారం గ్రామంలో ఒక సామాన్య రైతు బిడ్డగా జీవనం కొనసాగించి 2014 రాజకీయాల్లో ఎమ్మెల్యేగా విజయం సాధించి కెసిఆర్ మంత్రి వర్గంలో విద్యుత్ శాఖ మంత్రిగా ఉన్నతమైన పదవులను అనుభవించారు... ఇది అందరికీ తెలిసిన విషయం.

**కానీ జగదీశ్ రెడ్డి అంటే మాస్ లీడర్గా జనానికి తెలుసు.. 2014 2018 ఎలక్షన్లో జరిగిన ఎన్నికల కంటే ఈసారి 2023 లో జరిగే సార్వత్రిక ఎన్నికలు విధ్వంసాలకు విద్వేషాలకు తావిస్తోంది.. బీసీ వర్గానికి చెందిన ఒట్టే జానయ్య ఎలాగైనా జగదీశ్ రెడ్డి ని ఓడించడానికి భీష్మ ప్రయత్నాలు చేస్తుండడం మంత్రి కి ససేమిరా నచ్చడం లేదేమో... అందుకే కాబోలు ఒట్టే జానయ్య పై దాడికి పాల్పడ్డాడని ఆరోపణలు సూర్యపేట జిల్లా మొత్తం గుప్పున వ్యాపిస్తున్నాయి.. ఆత్మకూరు మండలం గొట్టిపర్తి గ్రామంలో వట్టి జానయ్య పై దాడికి పాల్పడి వీరంగం చేస్తున్న అక్కడ ఉన్న వాళ్ళు ఎవరు కూడా ఆపడానికి ప్రయత్నం చేయలేదు.. ఎందుకంటే అతని దగ్గర మారణాయుధాలు ఉండడంతో జనం భయపడ్డారు. కానీ ఆయన డ్రైవర్ సాహసంతో అడ్డుకున్నందుకు ఆయన కూడా తీవ్ర గాయాలు కావడం సూర్యాపేట జిల్లా మొత్తం ఈ విషయం వ్యాపించడంతో జగదీష్ రెడ్డికి పూర్తిగా రాజకీయంగా దెబ్బపడుతోంది.**

అందులోనూ ఓట్లు సమయంలో ఇలా జరగడం మంత్రి పై చెడు అభిప్రాయం పడే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నయి... సూర్యాపేట అంటే చారిత్రాత్మకంగా.. చైతన్యానికి ఉద్యమాలకు నల్లగొండ జిల్లా ఒక హిస్టారికల్ సూర్యాపేట... కాని పేట ఇప్పుడు గుండాల రాజ్యాంగ బెదిరింపులకు దిగుతున్న మంత్రి అనుచరులు అని ఆరోపించబడుతున్న సదరు విధ్వంస కారులను ఎవరు ఆపాలి!? ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ నవంబర్ 30 పోలింగ్ తేదీ దగ్గరికి వస్తున్న కొద్దీ సూర్యాపేట జిల్లాలో రాజకీయం వేడెక్కుతుంది... రౌడీ రాజ్యం కనిపిస్తుంది.

ఎందుకంటే కాంగ్రెస్ పార్టీ నుంచి దామోదర్ రెడ్డి బిఎస్పీ నుంచి వచ్చే జానయ్య బీఆర్ఎస్ నుంచి మంత్రి జగదీష్ రెడ్డి నామినేషన్ వేయడంతో వీళ్ళ ముగ్గురి రాజకీయ ఓట్లను ఒక్కసారి పరిశీలిస్తే.... గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన ఆగడాలను ప్రజలు ఇప్పటికి మరిచిపోలేదు అన్నట్టుగానే కనిపిస్తోంది.. ఎందుకంటే గతంలో రామిరెడ్డి దామోదర్ రెడ్డి చేసిన వసూళ్ల దందాను ఇప్పటికీ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 60,000 ఓట్లు నమ్మడం లేదు... అలాగే అధికారంలో ఉన్న మంత్రి జగదీష్ రెడ్డి ప్రస్తుతం ఉన్న మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తో ఏకమై కౌన్సిలర్ల నోటి కాడికి కూడు గుంజుకుంటున్నాడని ఆరోపణలు ఆ నోట ఈ నోట గట్టిగా అని వినిపిస్తున్నాయి.. అందుకే బీఆర్ఎస్ కూడా ఇక్కడ గెలిచే అవకాశాలు అనుమానంగానే కనిపిస్తున్నాయి... ఇక మిగిలింది బీఎస్పీ పార్టీ నుంచి వచ్చిన ఒట్టే జానయ్య... తనకున్న అభిమానులు శ్రేయోభిలాషులు బంధువులతో పాటు తాను గెలవకపోయినా మంత్రి జగదీశ్ రెడ్డి ఆగడాలను దౌర్జన్యాలను భూకబ్జాలను అవినీతిని ఎండగట్టాలనే ఉద్దేశంతో తిరుగుబాటు చేస్తున్న సందర్భంలో ఓడించడమే జగదీష్రెడ్డిని అన్నట్టుగా శబదం చేసుకొని ఓట్లను చీల్చే ప్రయత్నం చేస్తున్నడు... మొత్తానికి గెలుపు ఎవరికి అన్న సమాధానం ప్రశ్నగానే మిగిలిపోతుంది... నిజానికి మూడు పార్టీల నాయకులకు సూర్యాపేట జిల్లాలో ఉన్న మండలాల్లో సమానమైన బలాలు కనిపిస్తున్నాయి... కానీ సూర్యాపేట లో ఎమ్మెల్యేగా భవితను మార్చేది కేవలం సూర్యాపేటలో ఉన్న మునిసిపల్ ఓట్లే...

**ఇక్కడ మలుపు తిప్పే అవకాశం కనిపిస్తోంది... ఈ ఓట్లు ఈసారి ఎటు పడతాయనే అనుమానాలు రేకెత్తిస్తున్నాయి... ముఖ్యంగా అధికార పార్టీ కైతే అసలే వేయం... అనే ఆలోచనలో స్పష్టంగా ఉన్నట్లు తెలుస్తోంది... ఇప్పటికే రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా పదవి అనుభవిస్తున్న జగదీశ్ రెడ్డి అభివృద్ధి సంక్షేమం దిశగా ముందుకు వెళుతూనే ఉన్నారు... కొత్త కలెక్టరేట్ భవనం రక్షణ వ్యవస్థ మౌలిక వసతుల కల్పన అభివృద్ధి సంక్షేమం ఇలా అన్ని విషయాల్లో ఒకనాటి సూర్యాపేట కంటే ఇప్పటి సూర్యాపేట పట్టణం బహు సుందరంగా తీర్చబడింది...**

కానీ వీటన్నిటి వెనకాల ఎంతెంత అవినీతి భూ అక్రమలు కబ్జాలు ఉన్నాయనేదే ఒట్టే జానయ్య వెలికితీస్తున్న వైనం... ఇప్పుడు మంత్రికి కునుకు పట్టడం లేదు. కాబోలు అందుకనే కచ్చితంగా ఇలా దాడులకు తన అనుచరులను ఉసిగొలుపుతున్నాడనే ఆరోపణలు సూర్యపేట జిల్లా నిండా వినిపిస్తున్నాయి...

**ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరూ తమను తాము నిలబెట్టుకునేందుకు ఎలక్షన్ లో ప్రచారం చేసుకునేందుకు హక్కు రాజ్యాంగం కల్పించిన ఈ విధంగా దాడులు చేయడం ఎంతవరకు సమంజసం అంటూ ప్రజాస్వామ్యవాదులు మండిపడుతున్నారు... సూర్యాపేట రక్తసిక్తం కావడం అక్కడి ప్రజలను భయ ఆందోళనకు గురిచేస్తున్నాయి.. మళ్లీ గెలిపిస్తే ఇంకా ఎంత రౌడీయిజం చేస్తాడో అంటూ వినిపిస్తున్నాయి.. అందుకే సూర్యాపేటలో మార్పు జరగాలంటూ భిన్నమైన అభిప్రాయాలు వినిపిస్తున్నాయి... ఇలా గుండాయిజం చేయడం దాడులు చేయడం ప్రజాస్వామ్యం లో మంచిది కాదు...**

దాడికి కారణాలు ఏవైనా ఉండొచ్చు వారు మంత్రి అనుచరులైన అనేది మనం పోలీసు ఇన్వెస్టిగేషన్లో తెలుసుకోవాల్సిన విషయం.. అంతేకానీ ఎడాపెడ ఆరోపణలు చేయకూడదు... నిజానికి మంత్రి అనుచరులే అయితే పోలీసులు వారిని పట్టుకుని తగిన విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.. అంతేకానీ ఇలాంటి విద్వేషాల మధ్య ప్రజాస్వామ్యం మనుగడ కొనసాగించదు...



...కడారి శ్రీనివాస్
రాజకీయ విశ్లేషకులు

# పూణెలో రొమాన్స్ స్కాం

**అది మహారాష్ట్ర.. పూణె. మీట్ అండ్ రిఫ్రెష్.. టేబుల్ డేటింగ్ అన్నమాట.. గార్ల్ ఫ్రెండ్ లేనోళ్లకు సాయంత్రం పూట సరదాగా మూడు, నాలుగు గంటలు ఏ రెస్టారెంట్ లోనో.. బార్ లోనే చిట్ చాట్ అన్నమాట..**

**జయభేరి, ముంబై, నవంబర్ 20 :**

అది డేటింగ్ యాప్.. ఏదో సరదాగా పిన్ చేశాడు.. అంతే ఓ అమ్మాయి కనెక్ట్ అయ్యింది.. ఫొటో పెట్టింది.. అది ఒరిజినల్.. అందంగా ఉంది.. అంతకు మించి చాలా స్మార్ట్ గా ఉంది. మాటలు కలిశాయి.. డేటింగ్ యాప్ కావటంతో ఒకే అన్నాడు కుర్రోడు.. అంతే 24 గంటల్లో జీవితం తలకిందులు ఏమీ కాలేదు.. బాగా బుద్ధి వచ్చింది.. తన అనుభవాన్ని సోషల్ మీడియాలో పంచుకున్నాడు బాధితుడు.. 10 లక్షల మంది దీన్ని షేర్ చేయటంతో వైరల్ అయ్యింది.. ఇంతకీ వివరాలు ఏంటీ అంటారా.. అందులోకే వెళతున్నాం..అది మహారాష్ట్ర.. పూణె. మీట్ అండ్ రిఫ్రెష్.. టేబుల్ డేటింగ్ అన్నమాట.. గార్ల్ ఫ్రెండ్ లేనోళ్లకు సాయంత్రం పూట సరదాగా మూడు, నాలుగు గంటలు ఏ రెస్టారెంట్ లోనో.. బార్ లోనే చిట్ చాట్ అన్నమాట.. అలాంటి డేటింగ్ యాప్ లోకి వెళ్లాడు ఓ కుర్రోడు.. ఓ అమ్మాయి కనెక్ట్ అయ్యింది. ఈవినింగ్ ఆ పబ్ లో కలుద్దాం అని చెప్పింది. ఒకే అన్నాడు. సెంటు కొట్టుకుని శుభ్రంగా రెడీ అయ్యి.. హీరో లెక్క వెళ్లాడు.. టేబుల్ రెడీ.. అమ్మాయి వచ్చింది.. సూపర్ గా ఉంది.. కాకపోతే కొంచెం ఫాస్ట్.. ఏది ఏమైనా వెంట వెంటనే చెప్పాలి.. నాన్చుడు వద్దు అని అమ్మాయి అనటంతో.. ఇంకా ఖుషీ అయ్యాడు. వచ్చీ రాగానే.. హుక్కా ఆర్డర్ చేసింది.. అది 10 వేల రూపాయలు.. వైన్ బాటిల్ ఆర్డర్ చేసింది అది 15 వేల రూపాయలు.. స్పెషల్ గా వైన్ గ్లాస్ చెప్పింది అది 15 వందల రూపాయలు..

చిల్లీ పొటాటో, క్రిస్పీ కార్న్, వాటర్ బాటిల్ ఇలా చకచకా చెప్పేసింది.. ఫుల్ గా మందు కొట్టింది. మనోడు రెండు పెగ్గులు తాగేలోపు అక్కడ ఫుల్ బాటిల్ ఖాళీ.. బిల్లు వచ్చింది. మొత్తం 23 వేల రూపాయలు.. షాక్.. మైండ్ బ్లాంక్.. ఇంత బిల్లు ఏంటీ.. హుక్కా 10 వేలు ఏంటీ.. వైన్ బాటిల్ 15 వేలు ఏంటీ నిలదీశాడు..లోపలనున్న అపరిచితురాలు బయటకు వచ్చింది. బిల్లు కట్టలేదు అనుకో పార్కింగ్ లో ఉన్న నీ కారు పగిలిపోతుంది.. నీ కారు నెంబర్ తెలుసు కాబట్టి.. ఆర్టీవోలో అడ్రస్ కనుక్కుని.. ఇంటికొచ్చి 50 వేలు వసూలు చేస్తాం.. నీ డేటింగ్ యాప్ డీటెయిల్స్ మీ ఫ్యామిలీ మెంబర్స్ కు పంపిస్తాం..

అసలు నువ్వు ఈ పబ్ నుంచి ఎలా బయటకు వెళతావో చూస్తాం అంటూ వార్నింగ్ ఇచ్చింది.. అప్పటికీ మనోడు బుర్రకు తెలిసింది.. ఇదంతా పబ్ లోని కొందరు వెయిటర్స్ అండ్ ఈ అమ్మాయి ఆడిన డ్రామా అని.. ఏమీ చేయలేక బిల్లు కట్టి బయటకు వచ్చి.. దమ్ము కొట్టి వెళ్లిపోయాడు. కాకపోతే తనకు జరిగిన అన్యాయం.. పూణెలో జరుగుతున్న కొత్త తరహా మోసాలు మరొకరికి జరగకూడదని.. తన అనుభవాన్ని సోషల్ మీడియాలో పంచుకున్నాడు.. ఇప్పటికే 10 లక్షల మంది కనెక్ట్ అయ్యారు.. బ్రో.. పోతేపోయింది 23 వేలు మాత్రమే.. ఇంకా ముందుకు వెళ్లి ఉంటే.. టూర్ వేసి ఉంటే 2 లక్షలు పోయేవి అంటూ సానుభూతి వ్యక్తం చేస్తున్నారు...

# గిరిజనుల భూములు అంఫట్



## సీఎం దత్తత గ్రామంలో మల్లన్న భూబాగోతం...? లిటికేషన్ భూములే టార్గెట్... శామిర్ పేట్ పోలీస్ స్టేషన్లో మంత్రి మల్లారెడ్డి పై ఫిర్యాదు

✍ జయభేరి, శామిర్ పేట్, నవంబర్ 20:


మంత్రి మల్లారెడ్డి ఎప్పుడు తన వైకరితో సోషల్ మీడియాలో వార్తలో కనిపిస్తూనే ఉంటాడు. మంత్రి మల్లారెడ్డి అంటే ఒక బ్రాండ్ అని తన పేరు తెలియని వాళ్లేవరూ ఉండరని పాలమ్మిన, పూలమ్మిన, బోర్వెల్స్ నడిపించిన చిట్ ఫండ్స్ నడిపించిన జీవితంలో సక్సెస్ అయ్యాను అంటూ సమావేశాల్లో ప్రసంగిస్తు ర్తింటారు. తాను రాజకీయ్యాల్లోకి వచ్చింది ప్రజల కు సేవ చేయడానికి మాత్రమే అని వైద్య ఆస్పత్రిలో పేదలకు ఇచితంగా వైద్య సేవలు అందిస్తూ సేవ చేస్తున్నా అంటూ సెల్ఫ్ డబ్బా కొడుతుంటాడు. మల్లారెడ్డి అంటే తెరిచిన తెల్లటి పుస్తకం లాంటిదని చెప్పుతుంటాడు కానీ భూముల కబ్జాల విషయంలో వస్తున్న ఆరో పణలుకు మాత్రం తాను నోరు మెదపరు ఎందుకు అనే ప్రశ్నలు రేకెత్తుతున్నాయి.

### లిటికేషన్ భూములే టార్గెట్

రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి మూడుచింతల పల్లి మండలంలోని వివిధ గ్రామాల్లోని లిటికేషన్ భూములను టార్గెట్గా చేసుకుని తన అనుచరులతో భూములను కాజేస్తున్నాడని రాజకీయ బలంతో ఏదైనా చేయ్యొచ్చా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సీఎం దత్తత మండలంలోనే ఇలా ఉంటే మిగతా గ్రామాల పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చు. మంత్రి మల్లారెడ్డి అండదండలతో బీఆర్ఎస్ నాయకులు పేదల భూములకు ఎసరు పెడుతు న్నారని పేదలకు అన్యాయం చేస్తున్నారని మండి పడుతున్నారు. మం త్రి పదవిలో ఉండి పేదలకు సేవ చేయాల్సిందిపోయి బీఆర్ఎస్ నాయకులు, అనుచరులతో లిటికేషన్ భూములను అంగట్లో సరు కుల్లాగా కొనుగోలు చేయడం ఏంటని ప్రజలు నిల దీస్తున్నారు. సేవ అనే ము సుగో మంత్రి భూముల వ్యవహారంలో తలదూర్చడం ఏంటని పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

**మంత్రి మల్లారెడ్డి పై శామీర్పేట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు.**

కేశవరం గ్రామ పరిధలోని సర్వే నంబర్ 33,34, 35 లోని సుమారు 17 ఎకరాల 18 గుంటలు గిరిజనుల భూమిని రూ. 2 లక్షలు ఇచ్చి మేసం


గౌరవనీయులైన మేడ్చల్ డివిజన్ ఎ.సి.పి. గారికి,
అయ్యా,
కెతావత్ భిక్షపతి, తండ్రి పేరు కెతావత్ గంగారామ్ అను నేను చేగుంట మండలం కసాన్‌పల్లి గ్రామ నివాసిని. నా వయసు 74 సంవత్సరాలు. నా కులం యస్టీ-లంబాడా నేను చేయుచున్న ఫిర్యాదు ఏమనగా,
మేడ్చల్ మాల్కాజ్‌గిరి జిల్లా, మూడు చింతలపల్లి మండలం, కేశవరం గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 33,34,35 గల 47 ఎకరాల 18 గుంటలు భూమి మా పెద్దల నుండి మాకు వారసత్వంగా హక్కు కలిగి వున్నాము. ఈ భూమి అమ్మ రాజీ గారి పేరు మీద వున్నది.
ఈ సంవత్సరం అనగా 2023 నవంబర్ 3వ తేదిన కెతావత్ భిక్షపతి అను నా నుండి మరియు మాకుటుంబ సభ్యులు మరో ఆరు మంది నుండి మాకు పెద్దల నుండి వారసత్వంగా వస్తున్న సర్వే నంబర్స్ 33,34,35లోని 47.18 ఎకరాల భూమిని శ్రీనివాసరెడ్డి, హరిమోహన్ రెడ్డి, మధుకర్ రెడ్డి, శివుడు, చామకూర మల్లారెడ్డి, స్నేహ రామిరెడ్డి, రామిడి లక్ష్మమ్మ, రామిడి నేహా రెడ్డి మరియు కొంత మంది కలిసి కుట్రతో మూడుచింతలపల్లె తాసిల్దార్ ఆఫీసులో పి.టి. సరెండర్ చేయిస్తున్నామని చెప్పకుండా మీ ల్యాండ్ మీకు వస్తుందని చెప్పి మాకు అబద్దాలు చెప్పి మమ్మల్ని నమ్మించి నిరక్షరాస్యులమైన మా ఏడు మందితో పి.టి. సరెండర్ చేయించినారు. ఆరోజు మాకు 7 మందికి ఒక్కొక్కరికి 3 లక్షల చొప్పున డబ్బులు ఇచ్చినారు.
ఈ విధంగా పైన తెలిపిన శ్రీనివాసరెడ్డి, హరిమోహన్ రెడ్డి, మధుకర్ రెడ్డి, శివుడు, చామకూర మల్లారెడ్డి, స్నేహ రామిరెడ్డి, రామిడి లక్ష్మమ్మ, రామిడి నేహా రెడ్డి మరియు కొంత మంది మా భూమిపై మేము హక్కులు కోల్పోయేలా చేసి యస్టీ-లంబాడిలమైన మాపై అట్రాసిటికి పాల్పడినారు.
యస్టీ-లంబాడాలమైన మాపైన అట్రాసిటికి పాల్పడిన శ్రీనివాసరెడ్డి, హరిమోహన్ రెడ్డి, మధుకర్ రెడ్డి, శివుడు, చామకూర మల్లారెడ్డి, స్నేహ రామిరెడ్డి, రామిడి లక్ష్మమ్మ, రామిడి నేహా రెడ్డి మరియు కొంత మందిపై యస్సీ,యస్టీ (పిఏఏ) యాక్ట్ ప్రకారం తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవలసినదిగా కోరుతున్నాము.
తేది :
స్థలం :
ఫిర్యాధి
(కెతావత్ భిక్షపతి)


చేసి అక్కమించారని గిరిజనులు గత కొద్ది రోజుల క్రిందట మీర్పేట్ పోలీస్ సెషన్లో మంత్రి మల్లారెడ్డి పై నిర్యాదు చేశారు మంత్రి మల్లారెడ్డి మోసం చేసి ఆక్కమించుకున్నారని తిరిగి వారికి అప్పగించాలని నాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.


కేశవరం గ్రామ పరిధిలోని 47 ఎకరాల 18 గుంటల భూమి


**వాణిరెడ్డి**
మండల తహసీల్దార్, మూడుచింతలపల్లి

◆ **అధికారి వివరణ కోరగా.. మేము రిజిస్ట్రేషన్ చేయలేదు**

మేము ఎలాంటి రిజిస్ట్రేషన్ చేయలేదు 2021లోనే మంత్రి మల్లారెడ్డి పేరు పైన రిజి స్ట్రేషన్ అయ్యింది. కొత్తగా మేమే చేయ్యలేదు. పీటీ ల్యాండ్స్ అవి గిరిజనులు సరెండర్ చశారు ఎవరు వారసులనేది కోర్టు ఇచ్చింది. కోర్టు ఆర్డర్ ప్రకారం చేశాము. కోర్టు ఆర్ట్ తీసుకొచ్చు కుంటే నిలిపివేస్తాము.


**సోములాలాల్నాయక్,**
తిమ్మాయిపల్లి నడిమి తండా

◆ **మంత్రి మల్లారెడ్డి మా భూములను ఆక్రమించారు**

మా భూములను మంత్రి మల్లారెడ్డి తన అనుచ రులతో కలిసి ఆక్రమించుకున్నాడు. మాకు వార సత్వంగా వస్తున్న భూమి అది కోట్ల విలువ చేసే భూమిని సులువుగా కాలేజి గిరిజనుల నోట్లో మట్టికొట్టాడు. మా భూమిని మాకు తిరిగి అప్ప గించాలి లేదంటే పెద్ద ఎత్తున్న దర్నా చేస్తాము.


**కేతావత్ శంకర్**
మునిరాబాద్ గ్రామం

◆ **మోసం చేసిన వారిని శికించాలి**

మమల్ని మోసం చేసి మా భూములను ఆక్రమించిన వారిని వారికి సహకరించిన వ్య క్తులను కఠినంగా శిక్షించాలి. ఇలాంటివి మళ్లీ జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి.

## సీఎం దత్తత గ్రామంలో మల్లన్న భూబాగోతం


గత కొద్ది రోజుల క్రితం నిరసన వ్యక్తం చేసిన గిరిజనులు

సీఎం దత్తత గ్రామంలోనే మంత్రి మల్లారెడ్డి గిరిజనుల భూములను ఆక్రమంచుకున్నాడు. తన ప్రధాన అనుచరుడైన కేశవరం మాజీ సర్పంచ్ హరిమోహన్ రెడ్డితో కలిసి సంబంధం లేని వ్యక్తులను తీసుకువచ్చి గంగారం వారసులంటూ సర్వే నంబర్ 33, 34, 35 లోని సుమారు 47 ఎకరాల 18 గుంటల భూమిని డబ్బులు ఎరగా చూపి కాజేశారని గిరిజనులు ఆరోపి స్తున్నారు. వివరాల్లోకి వెళ్లే కేశవరం గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 33,34, 35 లోని సుమారు 47 ఎకరాల 18 గుంటల భూమి గంగారం కి చెందినది బ్రతుకుదె రువు నిమిత్తం గ్రామాన్ని వదిలి పెట్టారు. గంగారంకి ఇద్దరు భార్యలు 10 మంది మంది సం తానం అందులో తొమ్మిది మంది చనిపోయారు బిక్షపతి అనే వ్యక్తి మాత్రమే బ్రతికి ఉన్నాడు. మల్లారెడ్డి అనుచరుడు హరిమోహన్ రెడ్డి బిక్షపతితో పాటు గంగారం మొదటి భార్య కొడుకులు, కూతుర్లతో మీకు కోట్ల రూపాయలు వస్తాయి మీకు భూమి ఉంది దానికి మీరే అసలైన వారసులు అని చెప్పి చర్చలు జరిపి తిమ్మిని బొమ్మిని చేసి మోసం చేసి భూమిని కాజేశారు. మంత్రి పదవిలో ఉండి ప్రజలకు సేవచేయాల్సి ఉండగా కొన్ని వందల కోట్లు విలువ చేసే భూమిని గిరిజనుల పొటకొ ట్టి అగ్గువకు సగ్గువకు రూ. 2 లక్షలకే ఎవరికి తెలియ కుండా రాత్రికి రాత్రే రిజస్ట్రేషన్ చేయించుకుని మోసం చేసిన ఘనుడు రాష్ట్ర, కార్మికశాఖ మంత్రి మాల్లారెడ్డి అని భూబాధితులు వాపోతున్నారు. ఇది చూస్తుంటే మంత్రి మల్లారెడ్డి చెరువులు, కుంటలు ఆక్రమించి భూములను కాజేస్తాడు అని వస్తున్న ఆరోపణలు నిజమని నమ్మాల్సి వస్తోందని ప్రజలు గుసగుసలాడు కుంటున్నారు. ఒక మంత్రి పదవిలో ఉండి తన అనుచ రులతో భూములను అన్యాక్రాంతం చేయేడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు..? అభివృద్ధి పేరిట మల్లారెడ్డి గ్రామాల్లో పర్యటనకు వస్తే తమ భూములను ఎక్కడ లాక్కుంటాడో అని ప్రజలు భయాందోళనలకు గురవు తున్నారు. 47 ఏకరాల భుమి దారి కోసం పక్కనే ఉన్న గ్రామ కంఠం భూమిని కబ్జా చేశాడని కొన్ని సంవత్స రాల క్రితం నుంచి సాగు చేసుకుని బ్రతుకుదెరువు సాగిస్తున్న గిరిజనుల పొట్టకొట్టి భూమిని తన వశం చేసుకున్నాడని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా రు. ఇప్పటికే మంత్రి మల్లారెడ్డి తన అనుచరులతో మూడుచింతలపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లోని భూములను తన గుప్పిట్లో పెట్టుకున్నాడని పేదల నోట్ల మట్టికొడుతున్నాడని ఆరోపిస్తున్నారు. ఈ తంతులో కేశవరం మాజీ సర్పంచ్ హరిమోహన్ రెడ్డి తో పాటు శివుడు, శ్రీనివాస్ డ్డిలు ప్రధాన పాత్ర పోశించారని భూబాధితు వాపోతున్నారు.

## 625 కోట్లు దాటిన సీజ్ అమౌంట్

✍ జయభేరి, హైదరాబాద్, నవంబర్ 2:0

హైదరాబాద్ నగర శివారు అప్పా జంక్షన్ వద్ద శనివారం 6 వాహనాల్లో పట్టుబడిన రూ.7.40 కోట్ల నగదుకు సంబంధించి పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇప్పటికే ఈ కేసులో మొయినాబాద్ పోలీసులు 10 మందికి 41ఏ నోటీసులు జారీ చేశారు. ఇందులో ఖమ్మం జిల్లాకు చెందిన ఓ రాజకీయ పార్టీ నేత సమీప బంధువులున్నట్లు సమాచారం. ఈ క్రమంలో ఫాంహౌస్ తో పాటు, ఆయన ఇల్లు, కార్యాలయాల్లోనూ ఐటీ అధికారులు సోదాలు చేశారు. పలు కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటికే నగదు సీజ్ చేయగా, సోమవారం న్యాయస్థానం లో డిపాజిట్ చేయనున్నారు. ఎక్కడికక్కడ చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తూ అధికార, ప్రతిపక్ష నేతల వాహనాలను సైతం క్షుణ్ణంగా సోదా చేసిన అనంతరమే విడిచి పెడుతు న్నారు. అక్టోబర్ 9 నుంచి రూ.625 కోట్లకు పై. శనివారం నుంచి ఆదివారం ఉదయం వరకూ రూ.18.64 కోట్లకు పైగా నగదు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. మద్యం విలువ రూ.99.49 కోట్లకు పైగా ఉండగా, మత్తు పదార్థాల విలువ రూయ 34.35 కోట్లకు పైగా ఉందని వివరించారు. వీటితో పాటు రూ.78.62 కోట్లకు పైగా విలువైన బహుమ తులు, ఇతర వస్తువులు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించా రు. సైఫాబాద్ పోలీసులు ఓ బ్యాంకులో రూ.8 కోట్ల నగదు ఫ్రీజ్ చేశారు. ఈ నెల 13న విశాఖ ఇండస్ట్రీస్ కు చెందిన ఖాతా నుంచి విజిలెన్స్ సెక్యూరిటీస్ అనే సంస్థకు నగదు బదిలీ అయినట్లు గుర్తించారు. HDFC బ్యాంకు ఖాతా నుంచి ఐడీబీఐ బ్యాంకు ఖాతాకు బదిలీ అయిన నగదును ఆదివారం పోలీసులు ఫ్రీజ్ చేశారు.



## బాలల హక్కుల పరిరక్షణ కు దోహదం చేద్దాం

✍ జయభేరి, శామిర్ పేట్, నవంబర్20:-

బాలల హక్కుల పరిరక్షణకు అందరూ పాటు పడాలని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు రాగజ్యోతి కోరారు. అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని షామిర్ పేట మండలం తుంకుంట లోని ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా హాజరయ్యారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ బాలలను కించ పరిచే విధంగా వ్యవహరించే వారిపై కఠినంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ఏవైనా అవాంచనీయ సంఘట నలు జరిగినట్లయితే టోల్ ఫ్రీ నంబర్ 1098 లేదా 112 కు ఫిర్యాదు చేయాలని ఆమె సూచించారు. అంతే కాకుండా మానసిక, శారీరక వేధింపులకు గురైన భయపడకుండా ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వసంత, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఎండి ఇంతియాజ్ రహీం, చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ కీర్తన, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, బాలల పరిరక్షణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## కేసీఆర్ అవినీతి పాలనకు అంతం తప్పదు

✍ జయభేరి, మేడ్చల్ :

రాష్ట్రంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజలంతా బీఆర్ఎస్పై తిరుగుబాటుకు సిద్ధమ య్యారని మేడ్చల్ జిల్లా రూరల్ అధ్యక్షుడు పట్లోళ్ల విక్రమ్ రెడ్డి అన్నారు.సోమవారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీనగర్, మణిక్యారెడ్డి నగర్, కెవిరెడ్డి నగర్ కాలనిలలో మేడ్చల్ బిజెపి అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డికి మద్దతుగా మున్సిప ల్ అధ్యక్షుడు ఉషిగారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కాలనిలలో ప్రతి ఇంటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలు,అభివృ ద్ధిని ప్రజలకు వివరిస్తూ బిజెపి పార్టీకి ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు పట్లోళ్ల విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు బీఆర్ఎస్ పాలనతో విసుగు చెందారని అందుకే కేసీఆర్ కుటుంబ అవినీతి, పాపాలకు ప్ర జాక్షేత్రంలో తగిన శిక్ష తప్పదన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ అమరం మెహన్ రెడ్డి, కౌన్సిలర్ అమరం సరస్వతి, మున్సిపల్ అధ్యక్షుడు ఉషిగారి శ్రీనివాస్, సీనియర్ నాయకుడు మండల రవీందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ముక్కిడి గాళ్ళ మహేష్,జిల్లా బిజెవైఎం అధికార ప్రతినిధి కావేరి శ్రీధర్, బిజెవైఎం మున్సిపల్ అధ్యక్షుడు బట్టికడి విక్రమ్, జనరల్ సెక్రటరీ సుంకు నవీన్, నాయకులు అభిలాశ్, అరుణ్, నరేష్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పలువురి చేరిక

✍ జయభేరి, మేడ్చల్ :

సీఎం కేసీఆర్ నాయకత్వంలోని అన్ని వర్గాలకు మేలు కలుగుతుందని, ప్రజలం తా బీఆర్ఎస్ వెంటే ఉన్నారని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మద్దుల శ్రీనివాస్ రెడ్డి అన్నారు,బిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు డప్పు మహేష్ ఆధ్వర్యంలో గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ 15వ వార్డుకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ముక్కిడిగాళ్ళ సాయిలు, పలువురు యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని మద్దుల శ్రీనివా స్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్లో చేరుతున్నట్లు పేర్కొన్నారు. మేడ్చల్ బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి మల్లారెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త, సైనికుడిలా పని చేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలి పించేలా ముందుకు సాగాలన్నారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, అమాస, పున్నానికి వచ్చే నాయకులతో జాగ్రత్తగా ఉండాలని వారి మాయ మాటలు విని మోసపోవద్దని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు భేరి బాలరాజు, దొడ్ల మల్లికార్జున్ ముదిరాజ్, అమరం హేమంత్ రెడ్డి,నాయకులు డప్పు నర్సింగ్ రావు, కుండ భాను చందర్,డప్పు మల్లికార్జున్, లక్ష్మణ్, మధు,మహిపాల్, బాబు, సాయి, బాబ్జి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభాత జయభేరి
jayabheridaily.com


# మేడ్చల్ గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగరేస్తాం

- ఓటమి భయంతో మల్లారెడ్డి వర్గం ప్రలోభాలకుట్ర
- పీర్జాదిగూడలో ఎన్నికల అధికారుల తనిఖీలో పట్టుబడ్డ బిఆర్ఎస్ నగదు
- ఎన్ని కుట్రలు చేసిన కాంగ్రెస్ విజయాన్ని ఆపలేరు
- తుంగతుర్తి రవి, పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు



**జయభేరి, హైదరాబాద్, నవంబర్ 20:**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో మేడ్చల్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చామకూర మల్లారెడ్డి అనుచరులు ఓట్ల కోసం ప్రజలను ప్రలోభ పెడుతున్నారని, పీర్జాదిగూడ ప్రజాప్రతినిధుల, బిఆర్ఎస్ నాయకుల తీరును ఖండిస్తూ పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో తుంగతుర్తి రవి మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి అనుచరులు డబ్బులతో ప్రజలను ప్రలోభ పెడుతున్నారని విశ్వసనీయ సమాచార మేరకు ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశామని,ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వైద్య యాదవ్ స్థానిక కాంగ్రెస్ నాయకులు, ఏవి ఇన్ఫ్రా వద్దకు చేరుకోగా,మేయర్ జక్క వెంకట్ రెడ్డి,స్థానిక కార్పొరేటర్లు బిఆర్ఎస్ నాయకులు,సుధీర్ రెడ్డి పట్ల,పీర్జాదిగూడ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలత బద్రి నాయక్ పట్ల దురుసుగా వ్యవహరించి దుర్భాషలాడారని,ఈ ఘటనపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి పూర్తి విచారణ జరిపించాలని పోలీసు అధికారులకు విజ్ఞప్తి చేశామని అన్నారు.పోలీస్ అధికారులు, ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బంది అధికార పార్టీకి వత్తాసు పలుకుతున్నారని, వీరిపై ఎలక్షన్ కమిషన్కు ఫిర్యాదు చేస్తామని, ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగే విధంగా చూడాల్సిన అధికారులు అధికార పార్టీకి అండగా ఉండటం శోచనీయమని, తుంగతుర్తి రవి అన్నారు,మల్లారెడ్డి అనుచర వర్గం ఓటమి భయంతోనే ప్రలోభాలకు తెర లేపారని, మల్లారెడ్డి విద్యాసంస్థలకు సంబంధించిన సుమారు 300 మంది సిబ్బంది తో డబ్బులు,చీరలు ఇతర ప్రలోభాలతో ప్రజలను మభ్యపెట్టడానికి చూస్తున్నారని, నాలుగేళ్లలో గుర్తురాని అభివృద్ధి,కుల సంఘాలు మంత్రి మల్లారెడ్డికి ఎన్నికలు రాగానే గుర్తొచ్చాయని, కొన్ని ప్రాంతాలలో రాత్రికి రాత్రి సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తూ కుల సంఘం పెద్దలతో చర్చలు నడుపుతూ ప్రలోభ పెడుతున్నారని,ఎన్ని కుట్రలు చేసినా,మల్లారెడ్డి కేల్ ఖతం అని,మేడ్చల్ ప్రజలు ఈసారి హస్తం గుర్తుకు ఓటేసి తోటకూర వజ్రేష్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి మేడ్చల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని,తుంగతుర్తి రవి అన్నారు. అనంతరం శ్రీలత బద్రు నాయక్ మాట్లాడుతూ ఒక మహిళను చూడకుండా కులం పేరుతో దూషిస్తూ, అమర్యాదగా మేయర్,ఆయన అనుచరులు ప్రవర్తించారని చట్టరీత్యా వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు.ఈ సమావేశంలో పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పన్నాల శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ లీగల్ సెల్ కో కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి,బోడుప్పల్ కార్పొరేటర్ తోటకూర అజయ్ కుమార్,స్థానిక సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కొనసాగుతున్న కమలం ఇంటింటి ప్రచారం

**జయభేరి, మేడ్చల్ :**

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని మేడ్చల్ నియోజకవర్గ బిజెపి కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి అన్నారు.సోమవారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మైసమ్మగూడాలో మున్సిపల్ అధ్యక్షుడు ఉషిగారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిజెపి అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డికి మద్దతుగా నిర్వహించిన గడప గడపకు బిజెపి కార్యక్రమంలో అమరం మోహన్ రెడ్డి పాల్గొని కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం వాగ్దానం చేసిన ఉద్యోగ నియమాకాలు, నిరుద్యోగ భృతి, సకాలంలో రుణమాఫీ అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రజలు మేడ్చల్ అభివృద్ధి కోసం బిజెపి అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి ని ఆశీర్వదించి గెలుపునకు కృషి చేయాలని కోరారు. సీఎం కేసీఆర్ బంగారు తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చారని విమర్శించారు. మంత్రి మల్లారెడ్డి మేడ్చల్ ఎమ్మెల్యేగా గెలిచి తన సొంత ఆస్తులు పెంచుకున్నాడు తప్ప చేసిన అభివృద్ధి ఏమి లేదన్నారు. అవినీతి భూకబ్జా ఆరోపణలు ఎదుర్కొంటున్న మల్లారెడ్డికి ఈ ఎన్నికల్లో బుద్ధిచెప్పాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అమరం సరస్వతి, సీనియర్ నాయకుడు మండల రవీందర్ గౌడ్, మున్సిపల్ అధ్యక్షుడు ఉషిగారి శ్రీనివాస్ ముదిరాజ్, మైసమ్మగూడా బూత్ అధ్యక్షుడు రాజు, కార్యదర్శి ముక్కిడిగాళ్ళ మహేష్, నాయకులు చింత నర్సింగ్, పిడుగుల నాగరాజు, కావేరి శ్రీధర్, సుంకరి సురేందర్, విక్రమ్, నవీన్, నరేందర్, వినోద్, అరుణ్, హరి తదితరులు పాల్గొన్నారు.



## కార్యకర్తను పరామర్శించిన బిజెపి అభ్యర్థి సుదర్శన్ రెడ్డి

**జయభేరి, మేడ్చల్ :**

కార్యకర్తలే పార్టీకి ఆయువు పట్టు అని మేడ్చల్ బిజెపి అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు.ఇటీవల శామీర్ పేటలో జరిగిన బిజెపి ఎన్నికల ప్రచారంలో మేడ్చల్ మండలం ఎల్లంపేట్ గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త నాగేష్ ముదిరాజ్ గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న మేడ్చల్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి గాయపడిన నాగేష్‌ను ఎల్లంపేట్ లో తన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తున్న కార్యకర్తలకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో బిజెపి గెలుపు కోసం సైనికుల్లా పని చేస్తున్న ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గౌరారం జగన్ గౌడ్, మేడ్చల్ జిల్లా బిజెపి కార్యదర్శి హైమా రెడ్డి, మేడ్చల్ మండల బీజేవైఎం అధ్యక్షులు శ్రీనివాస్ ముదిరాజ్, మేడ్చల్ మండల బిజెపి కార్యదర్శి మహేష్, మేడ్చల్ జిల్లా బీజేవైఎం కార్యదర్శి రాఘవరెడ్డి, ఎల్లంపేట్ బిజెపి నాయకులు మారుతి, గణేష్, మహేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.



## మహిళా సాధికారతకు కృషి

**జయభేరి, మేడ్చల్ :**

మహిళా సాధికారత కోసం తమ వంతు కృషిచేస్తున్నామని కొంపల్లి రోటరీ క్లబ్ సభ్యులు తెలిపారు.బోయినపల్లిలోని సేవా భారతి కేంద్రాన్ని సందర్శించారు. కేంద్రంలో నిర్వహిస్తున్న జీడీఏ కార్యక్రమం విజయవంతం కావడంతో విద్యార్థులను అభినందించి వారికి డైరీ, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ మహిళలను ప్రోత్సహించేందుకు బాలికలకు డిప్లొమా కోర్సును అందించి ఉపాధి కల్పిస్తున్నట్లు తెలిపారు. కోర్సు పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఆస్పత్రుల్లో, ఆరోగ్య సంరక్షణ కేంద్రాల్లో మంచి వేతనంతో ఉపాధి కల్పిస్తున్నట్లు తెలిపారు. బాలికల సాధికారిత కోసం రోటరీ క్లబ్ కృషి, సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీఎన్ వాసిన్డ్,అహుజా, నారాయణరావు, పరాగ్ షా, ఆర్కే గుప్త,క్లబ్ అధ్యక్షులు సుమన్, కార్యదర్శి రాహుల్, సేవా భారతి కేంద్రం సభ్యులు శ్రీవిద్య,కులదీప్ సక్సేనా, వివేక్, విద్యార్థులు పాల్గొన్నారు.




## గోల్డ్ మెడల్ సాధించిన డబిల్ పూర్ కరాటే విద్యార్థులు

**జయభేరి, మేడ్చల్ :**

ఇటీవల కరీంనగర్ లో జరిగిన ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ 2023 లో మేడ్చల్ మండలం డబిల్ గ్రామానికి చెందిన కరాటే విద్యార్థులు గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్, బ్రోంజ్ మెడల్ సాధించారు. డబిల్ పూర్ గ్రామానికి చెందిన విద్యార్థులలో ఐదుగురు విద్యార్థులు గోల్డ్ మెడల్, ఇద్దరు విద్యార్థులు సిల్వర్, మెడల్ 5 మంది విద్యార్థులు బ్రోంజ్ మెడల్ అందుకున్నారు. అవార్డులు అందుకున్న విద్యార్థులను, కరాటే మాస్టర్ శ్రీనివాస్, దేవరాజ్, పృథ్వీరాజ్, నాయిం, శ్రీకాంత్, శ్రీనాథ్ లను స్థానిక సర్పంచ్ గీతా భాగ్యరెడ్డి, ఉప సర్పంచ్ సత్యనారాయణ, జిల్లా కోఆప్షన్ గౌస్, నాయకులు భాగ్యరెడ్డి, శ్రీరామ్ రెడ్డి, దామోదర్ రెడ్డి అభినందించారు. కరాటే లో మున్ముందు పై స్థాయికి వెళ్లేందుకు తమ సహకారం ఉంటుందని వారు తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుతో అందరికి మేలు

**జయభేరి, మేడ్చల్ :**



కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందారని గుండ్లపోచంపల్లి మాజీ సర్పంచ్ బండారి నరేందర్ అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని మైసమ్మగూడాలో గ్రామ అధ్యక్షుడు మద్దుల మాధవ్ ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డులోని ప్రతి ఇంటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటిలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం మాజీ సర్పంచ్ బండారి నరేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వెంటనే రూ. 500లకు వంట గ్యాస్, మహిళలకు ఉచిత బస్ పాస్, ఇందిరమ్మ పథకం కింద ఇల్లు కట్టుకోడానికి రూ. 5 లక్షలు, నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు అందచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎపిటీసీ శంకర్, నాయకులు కృష్ణా, కావేరి శేఖర్, దొడ్ల మోహన్, సురేష్ రెడ్డి, అర్జున్,మద్దుల మాధవ్ రెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బసురేగడిలో బిఆర్ఎస్ ప్రచారం

**జయభేరి, మేడ్చల్ :**




బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ 7వ వార్డు కౌన్సిలర్ రాజకుమారి సుధాకర్ అన్నారు. సోమవారం మేడ్చల్ బిఆర్ఎస్ అభ్యర్థి మంత్రి చమకురా మల్లారెడ్డికి మద్దతుగా బసురేగడిలో మహిళలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డులోని ఇంటింటికి తిరుగుతూ సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి మంత్రి మల్లారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం కౌన్సిలర్ రాజకుమారి సుధాకర్ మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి నిత్యం ప్రజలకు ఎందుబాటులో ఉంటూ ప్రజాసేవలో ముందు ఉంటారని అలంటి నాయకుడిని మరోసారి గెలిపించాలన్నారు.సొంత నిధులతో మేడ్చల్ నియోజకవర్గంలో రోడ్లు,డ్రైనేజీలు, విద్యుత్ స్తంభాలు, ఆలయాల నిర్మాణాలు,కుల సంఘలకు చేయూత వంటి అనేక అభివృద్ధి పనులు చేసారని అలాంటి నాయకుడు మేడ్చల్ కు అవసరమని అందుకే ఈ ఎన్నికల్లో మంత్రి మల్లారెడ్డికి ప్రతి ఒక్కరూ మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. సీఎం కేసీఆర్ కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుధాకర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి చామకూర మల్లారెడ్డి ని ఓడిద్దాం

**జయభేరి, హైదరాబాద్ నవంబర్ 20**

- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్




అధికార, అంగ, ఆర్థిక బలంతో గెలవాలని విశ్వప్రయత్నం చేస్తున్న మల్లారెడ్డి గారిని, నియోజకవర్గ ప్రజలు ఓడించాలని, సిపిఐ బలపర్చిన మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి "తోటకూర వజ్రేష్ యాదవ్ "గారిని అత్యధిక మెజారితో గెలిపించాలని, సోమవారం నాడు అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ లో పత్రిక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ.. మల్లారెడ్డి గారు పేరుకే విద్యాసంస్థల అధిపతి కానీ , నియోజకవర్గ విద్యారంగంలో అభివృద్ధి శూన్యం. తొమ్మిదిన్నర సంవత్సరాలుగా పదవిలో ఉండి అభివృద్ధి చేసింది ఏమిలేదు. ఎంపీ మరియు ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి పదవి చేపట్టి నియోజకవర్గంలో ఉన్న విద్యార్థి, యువతని పట్టించుకోలేదు. కేవలం ఆయన స్వార్థప్రయోజనాలకోసమే అధికారాన్ని అడ్డుపెట్టుకొని పాలన కొనసాగించాడు. యువతని ఏ రంగంలో కూడా ప్రోత్సహించలేదు, వారికి సరియైన ఉపాధి అవకాశాలు కల్పించడంలో విఫలం చెందిండు. ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిండు. "తమ సొంత కళాశాలలను ప్రైవేట్ యూనివర్సిటీ చేసుకోవడంపై ఉన్న ప్రేమ నియోజకవర్గంలో ఉన్న పేద విద్యార్థులపై లేదు" తన మాయమాటలతో ప్రజలను మభ్యపెడుతూ , మోసం చేస్తూ అభివృద్ధికి అడ్డంకిగా మారిన మల్లారెడ్డి గారిని నియోజకవర్గ ప్రజలు ఓడించాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ పత్రిక సమావేశంలో ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి చిన్న, ఎండీ అన్వర్, నాయకులు హరీష్, గోపి, అరవింద్, హేమంత్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఇంటి ఇంటి కాంగ్రెస్ ప్రచారానికి విశేషఆదర

- బుద్ధనగర్ లో దూసుకుపోతున్న హస్తం
- ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న శేరి సవితారెడ్డి

**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బుద్ధనగర్ 22వ డివిజన్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్ యాదవ్ హస్తం గుర్తుకు మద్దతుగా కార్యకర్తలతో కలిసి చేస్తున్న ఇంటింటి ప్రచారానికి విశేష ఆదరణ లభిస్తున్నదని మేడ్చల్ జిల్లా లీగల్ సెల్ చైర్మన్,22వ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ....కాంగ్రెస్ కు రోజు రోజుకు ప్రజా మద్దతు పెరుగుతున్నదని,కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పదకాలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులుశేరి సవితారెడ్డి,నాగిరెడ్డిశ్రీధర్ రెడ్డి,శ్రీనివాసరెడ్డి,రంగారెడ్డి, శేఖర్,నవనీత,సరిత,రాణి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కు ఎమోషనల్ డ్యామేజీ

**జయభేరి, హైదరాబాద్, నవంబర్ 20**

సరాగా అవుతాడని ఎన్నికల ప్రచారానికి పిలిస్తే.. అసలుకే ఎసరు పెట్టారని ఆ సీనియర్ నేతపై టి.కాంగ్రెస్ నేతలు ఉసూరుమంటున్నారు. రాక రాక వచ్చి ఎన్నికల వేళ పెద్ద తలనొప్పి తెచ్చిపెట్టాడంటూ లోలోన గులుగుకుంటున్నారు నేతలు.ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించిన నాటి కేంద్ర హోంమంత్రిగా చిదంబరంతో ఎన్నికల ప్రచారం చేయిస్తే ప్రయోజనం ఉంటుందని భావించారు లోకల్ కాంగ్రెస్ లీడర్. కానీ, ఆ ప్లాన్ కాస్తా చిదంబరం వ్యాఖ్యలతో బెడిసికొట్టింది. ఆయన వస్తే ప్రయోజనం ఏం జరిగిందో తెలియదుగానీ.. ఆయన చేసిన కామెంట్స్ను కవర్ చేయడానికి తలలు పట్టుకుంటున్నారు కాంగ్రెస్ నేతలు. తాజాగా హైదరాబాద్లోని గాంధీ భవన్లో మీడియాతో మాట్లాడిన చిదంబరం.. అమరుల త్యాగ ఫలితంగానే తెలంగాణ ఏర్పాటైందన్నారు. తెలంగాణ కోసం ఎంతో మంది ఆత్మబలిదానాలు చేసుకున్నారని, ఇందుకు క్షమాపణలు తెలియజేస్తున్నానని అన్నారు. చిదంబరం చేసిన ఈ ఒక్క మాట.. రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించింది.కాంగ్రెస్ మాంచి దూకుడుమీదున్న ఈ సమయంలో చిదంబరం చేసి ఒక్క కామెంట్.. అంతా తలకిందులు చేసేసింది. కాంగ్రెస్కు చిదంబరమే విలన్గా మారారంటూ ఆ పార్టీలోనే కిందిస్థాయి నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎంత పని చేశావ్ చిదంబరం.. ఎమోషనల్ డ్యామేజ్ చేశావ్ అంటూ కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.


▶▶ మొదటిపేజీ తరువాయి


## హంగ్ లో కింగ్ మారిన కమల వ్యూహం

పూర్తి స్థాయిలో హోరాహోరీగా సాగుతున్నాయి. ఇందులో సందేహం లేదు. ఎక్కువ మంది హంగ్ వస్తుందని అంచనా వేస్తున్నారు. ఒక వేళ హంగ్ అంటూ వస్తే.. కింగ్ అయ్యేది బీజేపీనేనని ఆ పార్టీ నేతలు బహిరంగంగానే చెబుతున్నారు. దీనికి కారణం... రాజకీయ పరిస్థితులు మాత్రమే కాదు.. బీజేపీ వ్యూహాలు కూడా అనుకోవచ్చు. బీజేపీ హైకమాండడ్ కు ఓ స్పష్టమైన విజన్ ఉంటుంది. ఏదైనా రాష్ట్రంలో పోటీ చేస్తున్నప్పుడు బలాబలాల్ని అంచనా వేసుకుని తాము గెలవగలిగే సీట్లపై పూర్తి స్థాయిలో దృష్టిపెడతారు. బలహీనంగా ఉన్న చోట్ల సమయం వెచ్చించరు. తెలంగాణ విషయంలోనూ అదే ఫాలో అవుతున్నారు. గెలుపు అంటే అసెబంబ్లీలో మెజార్టీ సాధించడం మాత్రమే కాదు.. అలా సాధించడం క్లిష్టంగా మారినప్పుడు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే వ్యూహాన్ని అమలు చేయాలి. అదే అమలు చేస్తున్నారు. ప్రభుత్వ ఏర్పాటు అనేది తమ చేతుల్లో ఉండే అన్ని సీట్లు సాధించాలని టార్గెట్ పెట్టుకున్నారు. అందు కోసం బీజేపీకి క్లియర్ చాన్సులు ఉన్న 23 స్థానాలపై దృష్టి పెట్టారరని చెబుతున్నారు. తెలంగాణ బీజేపీ ఇరవై మూడు అసెంబ్లీ సీట్లను సీరియస్ గా తీసుకుంది. అక్కడ పూర్తి స్థాయిలో దృష్టి కేంద్రీకరిస్తోంది. వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా హంగ్ తీసుకు రావాలని .. తాము కింగ్ మేకర్లం లేదా కింగ్ కావాలని గట్టి పట్టుదలగా ఉంది. అందుకే గతంలో బలంగా ఉన్న, రెండో స్థానంలో నిలిచిన నియోజకవర్గాలపై దృష్టి పెట్టింది. గత పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ సాధించిన సీట్లపైనే ఎక్కువ దృష్టి పెడుతోంది. ఈ జాబితాలో మొత్తం 23 సీట్లు ఉన్నట్లుగా బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ముథోల్ వంటి చోట్ల రెండో స్థానంలో నిలిచింది. పార్లమెంట్ ఎన్నికల నాటికి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ లోక్ సభ నియోజకవర్గాల పరిధిలో దాదాపుగా పన్నెండు స్థానాల్లో బీఆర్ఎస్ కంటే ఎక్కువ మెజార్టీ సాధించింది. ఈ స్థానాలన్నింటిలోనూ బీజేపీ గట్టిగా ప్రయత్నిస్తోంది. అలాగే గ్రేటర్ పరిధిలో కార్పొరేషన్ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించింది. అక్కడ పలు నియోజకవర్గాల్లో బీజేపీ పరిస్థితి అంచనా వేసుకుని కొన్ని నియోజకవర్గాలపై గురి పెట్టింది. సూర్యాపేటలో సంకినేని వెంకటేశ్వరరావు బలమైన నేతగా ఉన్నారు. అలాగే మహబూబ్ నగర్ జిల్ల లో కల్వకుర్తి , గద్వాల వంటి చోట్ల విజయానికి తగ్గరగా వచ్చి ఆగిపోతుంది. ఇలాంటి నియోజకవర్గాలన్నీ ఎంపిక చేసుకుని బలమైన అభ్యర్థులు ఉన్నారనుకున్న చోట్ల గట్టి ప్రయత్నాలు చేస్తోంది. ఇరవై మూడు సీట్లలో విజయం సాధిస్తే సీన్ మొత్తం మారిపోతుంది. బీజేపీకి పదిహేను వరకూ సీట్లు సాధిస్తే బీఆర్ఎస్, కాంగ్రెస్ విజయానికి దూరం అవుతాయి. ఏదైనా పార్టీ బీజేపీకి మద్దతు ఇవ్వాల్సిన పరిస్థితి రావొచ్చు. గతంలో కర్ణాటక తరహా పరిణామాలు ఏర్పడే చాన్స్ ఉంది.ఒకవేళ త్రిముఖ పోరులో కొన్ని చోట్ల గెలుపొందినా ఆశ్చర్యపోనక్కరలేంటున్నారు. అలాగే అందరూ ఊహించిన దానికంటే ఎక్కువ సీట్లే వస్తాయనే వాదనలూ ఉన్నాయి. ఎందుకంటే ఆయా నియోజకవర్గాల్లో పరివార్కు సంబంధించిన ఆర్ఎస్ఎస్, వీహెచ్పీ, ఏబీవీపీ, యువమోర్చా నేతలు ఇప్పటికే ఇంటింటి ప్రచారం చేస్తున్నారని సమాచారం. వీళ్ల ఓటు బ్యాంక్ పెరిగితే అంతిమంగా అది ఎవరి నష్టం చేస్తుందో ఇప్పుడే చెప్పలేమని రాజకీయవర్గాల అంచనా. మేనిఫెస్టోను కూడా బీజేపీ సాదాసీదాగా రిలీజ్ చేసింది. బీఆర్ఎస్, కాంగ్రెస్లతో పోటీగా ఎలాంటి హామీలు ఇవ్వలేదు. ఉచిత కాశీ యాత్ర, కొన్ని రకాలచదువులు చదివే అమ్మాయిలకు ల్యాప్ ట్యాప్ వంటి హామీలు ఇచ్చింది. ఇవేమీ మిగతా రెండు పార్టీలతో పోలిస్తే పెద్దగా ప్రజాకర్షమైనవి కావు. బీజేపీ వ్యూహం వేరుగా ఉంది కాబట్టి మేనిఫెస్టోను సాదాసీదాగా రిలీజ్ చేసిందని.. అంటున్నారు. బీజేపీ పోటీ పడుతున్న చోట్ల.. ఇంకా బీజేపీ ఏం ఇస్తుందో అని చూసి ఓటేయరు.అక్కడున్న పరిస్థితులను బట్టి ఓటేస్తారు. అందుకే బీజేపీ హంగ్ ప్లాన్తోనే రాజకీయ అడుగులు వేస్తోంది.

## దొరలు.. పెతందారులు ఆకృత చర్యలకు పాల్పడితే

# రాజకీయ సమాధి కడతాం

జయభేరి, సూర్యాపేట :

బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు భీమయ్యగౌడ్ దొరలు, పెతందారులు ఆకృత చర్యలకు పాల్పడితే రాజకీయ సమాధి కడతామని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు భీమయ్యగౌడ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఆదివారం ఆత్మకూరుఎస్, మండలం గటికల్లు గ్రామంలో బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ పై మంత్రి బంధువులు దాడికి పాల్పడం హేయమైన చర్య అన్నారు.

బహుజన రాజ్యం ఏర్పాటు కోసం ఒక బీసీ బిడ్డ పోరాడుతుంటే ప్రజలలో బీఎస్పీ పార్టీ ఆదరణ చూసి ఓర్వలేక దాడులకు పాల్పడుతున్నారని, డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బహుజనుల కోసం రాజ్యాధికారం కోసం పోరాడుతుంటే, ఇలాంటి అరాచకాలకు పాల్పడవుతున్నారని, మీకు త్వరలోనే ఓటు ద్వారా బుద్ధి చెప్తామని తెలిపారు. ఆత్మకూర్ ఎస్ మండల ఎస్సై గొడవ జరుగుతున్న సమయంలో ఇన్ఫర్మేషన్ ఇచ్చినా కానీ ఆలస్యంగా వచ్చి దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయకుండా వాళ్ళని భుజగించే పని చేశారని అన్నారు. బహుజనులపై దాడి చేస్తే ఇకపై సహించేది లేదని దానికి మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దాసరి శ్రీనివాస్, ఇస్తాలపురం ఎంపీటీసీ చెరుకు ఇందిర, ఉమ్మడి నల్గొండ జిల్లా మహిళా కన్వీనర్ పోకల ఎలిజబెత్, నకిరేకంటి వెంకన్న, పట్టణ అధ్యక్షులు గట్టు గోపి, ఉపేందర్, కళ్యాణి, లలిత, నాగయ్య, శోభ భాయ్, నవీన్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.




### దొరలకు రాజకీయ సమాధి కడతాం

దొరలకు రాజకీయ సమాధి కడతామని యాదవ సంఘం విద్యావంతుల వేదిక లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు సుంకర బోయిన రాజు, బి ఎస్పి జిల్లా నాయకులు దేశబోయిన సురేష్ అన్నారు. సోమవారం చివ్వేంల మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బి ఎస్ పి పార్టీ మండల కమిటి ఆధ్వర్యంలో మూతికి నల్ల గుడ్డలు కట్టుకొని నిరసన తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ.. ఆదివారం ఆత్మకూరు(ఎస్), మండలం గటికల్లు గ్రామంలో బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ పై దాడికి పాల్పడం హేయమైన చర్య అన్నారు. బహుజన రాజ్యం ఏర్పాటు కోసం బీసీ బిడ్డ పోరాడుతుంటే ప్రజలలో బీఎస్పీ పార్టీ ఆదరణ చూసి ఓర్వలేక దాడులకు పాల్పడుతున్నారనితెలిపారు. డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాడుతుంటే, దొరలు ఇలాంటి అరాచకాలకు పాల్పడు తున్నారని బహుజనులపై దాడి చేస్తే మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. ఓటు ద్వారా దొరలకు బుద్ధి చెప్పడానికి బహుజనులు ఎదురు చూస్తున్నారని తెలిపారు. సూర్యాపేట నియోజకవర్గం లో బి ఎస్ పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ ను ప్రజలు గెలిపించి దొరలను సూర్యాపేట నుంచి తరిమి కొట్టడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఎస్ పి నాయకులు సైదులు, ప్రవీణ్, సాయి, జానయ్య, స్టాలిన్, శ్యాం,కృష్ణ, శ్రీకాంత్, మధు, ఉపేందర్, కిరణ్, సారయ్య, నగేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



జానయ్య పై దాడి చేసిన వారు మంత్రి అనగా అనుచరులను నిరూపించడానికి ఇది చాలదా పైగా ఇది ఒక డ్రామా అని కాంగ్రెస్ వారిపై నెట్టడం ఎంతవరకు సమంజసం.? ఇలాంటి తప్పుడు వార్తలు హత్య రాజకీయాలు ఉమ్మడి జిల్లాలో ఒక్క జగదీశ్వర్ రెడ్డి సాధ్యం.




## అదనపు బి.యు లకు ఎఫ్.ఎల్.సి. నిర్వహణ

### కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్

జయభేరి, సూర్యాపేట :

జిల్లాకు చేరుకున్న అదనపు బి.యు లను evm గోదాం లో పార్టీల ప్రతిధుల సమక్షంలో ఎఫ్.ఎల్.సి నిర్వహణ చేపట్టామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణలో ఉన్న evm గోదాం లో చేపట్టిన ఎఫ్.ఎల్.సి అదనపు కలెక్టర్లు సి.హెచ్. ప్రియాంక, ఏ. వెంకట్ రెడ్డి లతో కలసి పరిశీలించారు. ఆయా నియోజక వర్గాలలో పోటీ అభ్యర్థులు ఎక్కువగా ఉన్నందున ఆదనవు బి.యు లను తెప్పించి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో 12 మంది ఈ. సి. ఐ. ఎల్ ఇంజనీర్ల తో చేపట్టడం జరిగిందని తదుపరి నియోజక వర్గాలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్. పార్టీ నుండి సవరాల సత్యనారాయణ, బి.జే.పి. నుండి అబిడ్, కాంగ్రెస్ నుండి కరుణాకర్, బి.యస్.పి. నుండి స్టాలిన్ లు తదితరులు పాల్గొన్నారు.

## మ్యానిఫెస్టోలకు ఓట్లు రాలతాయా..

జయభేరి, హైదరాబాద్, నవంబర్ 20 :

మంత్రాలకు చింతకాయలు రాలతాయా అనేది వెటకారం సామెత.. రాజకీయాల్లో మేనిఫెస్టోలకు ఓట్లు రాలయాతా అన్నది కూడా అంతే. అయితే రాజకీయ పార్టీలు మాత్రం మేనిఫెస్టోలు ప్రజాకర్షక పథకాలతో నింపేస్తున్నాయి. తెలంగాణలో కూడా అంతే. హోరాహోరీగా సాగుతున్న పోరులో రెండు, మూడు శాతం ఓట్లనైనా తమ వైపు తిప్పుకునేలా చేయడానికి రాజకీయ పార్టీలు రెడీ అవుతున్నాయి. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా జనాకర్షక పథకాల వరాలను గుప్పిస్తున్న ప్రధాన పార్టీలు సుదీర్ఘంగా కసరత్తు చేసి పోటాపోటీ హామీలతో మ్యానిఫెస్టోలను ప్రకటిస్తున్నాయి. అందరికంటే ముందుగానే కాంగ్రెస్ పార్టీ తొలుత ఆరు గ్యారంటీలను ప్రకటించింది. వాటిని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తోంది. అదే మేనిపెస్టోని చాలా మంది అనుకున్నారు. కానీ సామాజికవర్గాల వారీగా ప్రకటించిన డిక్లరేషన్లతో కలిపి మేనిఫెస్టోను ప్రకటించబోతున్నారు. ఆయన రెండు నెలలుగా సుదీర్ఘ కసరత్తు చేసి, వివిధ వర్గాల ప్రజలతో భేటీయై వారి అవసరాలు, ప్రాధాన్యాతలను అనుసరించి మ్యానిఫెస్టోకు మెరుగులద్దారని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నారు. ఆరు గ్యారంటీలకు అదనంగా మ్యానిఫెస్టోలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మరిన్ని జనాకర్షక హామీలను పొందుపరిచింది. వాటిలో ప్రధానంగా ఆడపిల్లల పెళ్లికి పసుపు కుంకుమ పథకం కింద లక్ష ఆర్థిక సహాయంతో పాటు తులం బంగారం, రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ, అమ్మహస్తం పేరుతో 9నిత్యావసర సరుకుల పంపిణీ, రేషన్ డీలర్లకు గౌరవ వేతనం, అభయ హస్తం పథకం పునరుద్దరణ, ఎంబీసీలకు ప్రత్యేక కార్పొరేషన్, విద్యార్థులకు ఉచిత ఇంటర్ నెట్, ప్రభుత్వ ఉద్యోగులకు ఓల్డ్ పెన్షన్ స్కీమ్ అమలు, ఉద్యోగాల కల్పన, ఆటో వాళ్లకు ఆర్థిక సహాయం, ఆర్ఎంపీ, పీఎంపీలకు గుర్తింపు కార్డు, గ్రామ వార్డు సభ్యులకు గౌరవ వేతనం, ధరణి స్థానంలో భూ భారతి పేరుతో సరికొత్త యాప్, సిటిజన్ చార్టు చట్టబద్ధత, మీడియా కమిషన్ ఏర్పాటు, జర్నలిస్టులకు ఫ్రీ మెట్రో ప్రయాణ వసతి కల్పన, రైతులకు 2లక్షల రుణమాఫీ వంటి సరికొత్త హామీలున్నాయి. అంటే దాదాపుగా ప్రతి వర్గాన్ని ఆకట్టుకునేలా హామీల్ని రూపొందించారు.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాలకు సంబంధించి బీజేపీ రూపొందించిన మ్యానిఫెస్టోను శనివారం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చేతుల మీదుగా విడుదల చేయనుంది. బీజేపీ మ్యానిఫెస్టోలో బీసీ సీఎం, ఎస్సీ వర్గీకరణ, పంటల బీమా, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, పెళ్లయిన మహిళలకు ఏడాదికి 12,000, , 500కే సిలిండర్, వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 20000, టీఎస్పీఎస్సీ ద్వారా రెగ్యులర్ ఉద్యోగాల భర్తీ వంటి పథకాలతో పాటు మరికొన్నివివిధ వర్గాల ప్రజలకు సంబంధించి సరికొత్త సంక్షేమ పథకాలను బీజేపీ మ్యానిఫెస్టోలో ప్రకటించనుందని పార్టీ వర్గాలు తెలిపాయి. మేనిఫెస్టో కమిటీ ఛైర్మన్ వివేక్ పార్టీ మారిపోయారు. దీంతో ఆ పని ఆగిపోయింది. ఎలాగోలా పూర్తి చేసి.. పదిహేడో తేదీన అమిత్ షా చేతుల మీదుగా విడుదల చేయాలని డిసైడయ్యారు. ఇందులో పేర్ల మార్పు హామీ కీలకమంటూ.. బీజేపీ నేతలు మీడియాకు లీకులిచ్చారు. అలా అని ప్రజాకర్షక హామీలకు లోటేమి ఉండదు. మధ్యప్రదేశ్ లో గ్యాస్ సిలిండర్ రూ. 450కే ఇస్తామని హామీ ఇచ్చారు. ఇక్కడ కూడా అలాంటి హామీ ఇవ్వడం ఖాయంగా కనిపిస్తోంది.ఎందుకంటే.. ఐదు వందలకు ఇస్తామని కాంగ్రెస్.. నాలుగు వందలకే ఇస్తామని బీఆర్ఎస్ పోటీ పడి హామీలు ఇచ్చాయి. మరి బీజేపీ కూడా జోక్యం చేసుకోవాలి కదా.. మధ్యంగా నాలుగు వందల యాభైకి ఫిక్సయ్యే అవకాశాలు ఉన్నాయి. రెండు పార్టీల హామీల్ని కాచివడబోసి. అలాగే బీజేపీ సంప్రదాయ బీజేపీ వాదుల్ని ఆకట్టుకోవడానికి పేర్ల మార్పు హామీని ఇవ్వబోతోంది. బీజేపీని గెలిపించి చూడండి.. మీ ఊరు పేరు తెల్లారేసరికి మారిపోకపోతే అప్పుడు అడగండి పద్దతిలోమేనిఫెస్టోలో హామీని చేర్చబోతున్నారు. హైదరాబాద్ దగ్గర నుంచి తెలంగాణలో ముస్లింల పేర్లు స్ఫురించే ప్రతి ఊరి పేరును మార్చేస్తామని మేనిఫెస్టోలో హామీ ఇవ్వబోతున్నారని చెబుతున్నారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చినప్పుడే కేసీఆర్ భరోసా పేరుతో మేనిఫెస్టో విడుదల చేశారు. తెల్లరేషన్కార్డుదారులకు రూ.5 లక్షల కేసీఆర్ బీమా, తెల్ల రేషన్కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ , అన్నపూర్ణ పథకం ద్వారా సన్నబియ్యం, పెన్షన్లను ఏటా రూ.500 చొప్పున రూ.5 వేలకు పెంపు, దివ్యాంగుల పెన్షన్లు ఏటా రూ.300 చొప్పున రూ.6 వేలకు పెంపు, అర్హులైన మహిళలకు నెలకు రూ.3 వేల గౌరవ భృతి, అర్హులైనవారికి రూ.400కే గ్యాస్ సిలిండర్లు, ఆరోగ్యశ్రీ పరిధి రూ.15 లక్షలకు పెంపు, రైతుబంధు మొత్తం దశలవారీగా రూ.16 వేలకు పెంపు వంటి పథకాలు ఉన్నాయి. పైగా.. కాంగ్రెస్ ఆరు గ్యారంటీల్ని పోలి ఉండటంతో సమస్యగా మారింది. గెలిచిన తరవాత ఏ ప్రభుత్వం కూడా పూర్తి స్థాయిలో అమలు చేయలేదు. ప్రజలు కూడా ఇలాంటి పథకాలపై ఆశలు పెట్టుకోవడం లేదు. కానీ.. ఓటర్లలో ఉండే సహజమైన ఆశే రాజకీయ పార్టీలకు పెద్ద వరంగా మారింది.

## జానయ్య పై దాడి..

# ఇది బిఆర్ఎస్ పనే..

జయభేరి, సూర్యాపేట :

ఆత్మకూరు (మం) గట్టికల్ గ్రామంలో అర్ధరాత్రి ఉద్రిక్తతపై ఇంద్రకంటి భాను శంకర్ మాట్లాడుతూ.. గొడ్డళ్ళు, కత్తులతో వట్టే జానయ్య పై బిఆర్ఎస్ నాయకుల దాడి బాధాకరం. బిఆర్ఎస్, కాంగ్రెస్, BJP పార్టీలు కావాలనే జానయ్య పై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మన సూర్యాపేట వ్యక్తి అని కూడా జాలి లేకుండా వేరే తుంగతుర్తి నాయకులకు చోట లీడర్లు కొమ్ము కాస్తున్నారు. గతంలో కూడా జానయ్య పై దాడి చేయబోతే ఒక మంచి లీడర్ ని కోల్పోయాం. పోలీసులకు , కేసులకు భయపడే వ్యక్తే అయితే ఎలక్షన్లో ఎలా పోటీ చేస్తున్నాడు. సూర్యాపేట నియోజకవర్గం



ప్రజలు ఊరురురా హరతులు పట్టి ఎలా దీవిస్తున్నారు. జానయ్య అనే వ్యక్తి బయటకి వస్తే ఎక్కడ ఓడిపోతామని భయంతోటే కావాలనే తప్పుడు కేసులు పెట్టారు. మంత్రి దగ్గర ఉన్నప్పుడు లేని కేసులు మంత్రి నుండి వెళ్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నాడని ఉద్దేశ పూర్వకంగానే జానయ్య పై దాడి చేయించారు. రెండు ఎకరాలు లేని మంత్రికి ఈరోజు వేల కోట్లు ఎక్కడి నుండి వచ్చాయి. కావాలనే వట్టే జానయ్య పై స్పెషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. జానయ్య పై జరిగింది నిజంగా ఐ డ్రామా అయితే ఈరోజు ఏరియా హాస్పిటల్ లో ఎలా ఉన్నాడు.

## భక్తి నియమాలతో అయ్యప్ప స్వామి మహా పడిపూజ

జయభేరి, సూర్యాపేట :

సూర్యాపేట పట్టణంలో శబరి నగర్ అయ్యప్ప స్వామి ఆలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు నిర్వహించిన భిక్ష కార్యక్రమంలో పాల్గొన్న TPCC రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి. మండల దీక్ష చేపట్టిన అయ్యప్ప స్వాములకు అన్నదాన కమిటీ సభ్యులు బిక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న రమేష్ రెడ్డి అయ్యప్ప స్వాములకు బిక్షను వడ్డించారు. 40 రోజులు





భక్తి, నిష్ట, నియమాలతో అయ్యప్ప స్వామిని పూజించడంతో... మీకు, మీ కుటుంబ సభ్యులకు, సమాజానికి స్వామి వారి కృప దక్కుతుందని అన్నారు. అన్నదాన కమిటీ సభ్యులు బెల్లిది శ్రీనివాస్, ఎలుగూరి రాంబాబు గౌడ్, మచ్చ శ్రీను, జటంగి రవి, భాస్కరాచారి స్వామి, జెపిటి గురుస్వామి, శ్రీనివాసరెడ్డి గురుస్వామి, పైడిమర్రి కేశవులు తదితరులు పాల్గొన్నారు.



## బియ్యంపై ఎగుమతిపై ఆంక్షలు

జయభేరి, న్యూఢిల్లీ, నవంబర్ 20 :

ప్రపంచంలోని అగ్రశ్రేణి బియ్యం ఎగుమతిదారుగా ఉన్న భారతదేశం, వచ్చే ఏడాది కూడా విదేశీ అమ్మకాలపై తన నియంత్రణలను కొనసాగించగలదని భావిస్తోంది. 2008 ఆహార సంక్షోభం తర్వాత తక్కువ ధరలతో పాటూ పుష్కలమైన నిల్వలు గల దేశంగా మార్చాలని ప్రయత్నిస్తోంది. తద్వారా గత దశాబ్ద కాలంగా భారతదేశాన్ని ధాన్యం ఎగుమతి చేసే దేశంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తోంది. ఇటీవల వెల్లడైన లెక్కల్లో 40 శాతం వాటాను కలిగి.. ప్రపంచ దేశాల్లోనే భారత్ అగ్రస్థానంలో నిలిచింది. ఆఫ్రికన్ దేశాలు మన నుంచి ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేస్తున్నాయి. అయితే వచ్చే ఏడాది మళ్లీ ఎన్నికలకు వెళ్లనున్నారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. ఈ క్రమంలో దేశీయ ధరల పెరుగుదలను అరికట్టడానికి, వినియోగదారులను అధిక ధరల నుంచి రక్షించేందుకు పదేపదే ఎగుమతులపై పరిమితులను విధిస్తున్నారు.దేశీయ బియ్యం ధరలు పెరిగినంత కాలం ఈ పరిమితులు కొనసాగే అవకాశం ఉంది" మాజీజపాన్ చీఫ్ ఎకనామిస్ట్ సోనాల్ వర్మ అన్నారు. "ఎన్నికల తర్వాత కూడా దేశీయ బియ్యం ధరలు స్థిరంగా ఉండకపోతే, ఈ చర్యలు పొడిగించే అవకాశం ఉందని స్పష్టం చేశారు. భారతదేశం విరిగిన బాస్మతీ రైస్, వైట్ రైస్ పై ఎగుమతి సుంకాలు విధించింది. అందుకే వాటిని ఆ దేశం నుంచి ఎగుమతి చేసుకోలేమని తెలిపారు. దీని ఫలితంగా ఆగస్టులో ధరలు 15 సంవత్సరాల గరిష్ట స్థాయికి పెరిగాయి. అందుకే కొందరు దిగుమతి చేసుకునేందుకు ముందుకు రావడం లేదు. యూనైటెడ్ నేషన్ ఆహార, వ్యవసాయ సంస్థ ప్రకారం, అక్టోబర్లో బియ్యం నిలువలు సంవత్సరం క్రితం ఉన్న దానికంటే 24 శాతం ఎక్కువ ఉన్నట్లు తెలిపింది.మోదీ ప్రభుత్వం ఇంటింటికీ సరిపడా బియ్యం బియ్యాన్ని సరఫరా చేయడం ద్వారా ధరలను నియంత్రించాలని భావిస్తోందని బివి కృష్ణారావు తెలిపారు. ఈయన దేశంలోని రవాణాదారులకు ప్రాతినిధ్యం వహిస్తున్న బియ్యం ఎగుమతిదారుల సంఘం అధ్యక్షుడుగా కొనసాగుతున్నారు. వచ్చే ఏడాది ఎన్నికలు పూర్తై ప్రభుత్వం అధికారంలోకి వచ్చే వరకూ ప్రభుత్వం ఎగుమతి ఆంక్షలను కొనసాగించవచ్చని ఆయన అన్నారు. ఎల్ నినో కారణంగా ఆసియా అంతటా పంటలు నాశనమయ్యాయని పేర్కొన్నారు. పొడి వాతావరణం కారణంగా 202324లో ఎగుమతిదారులో రెండవ స్థానంలో ఉన్న వరి ఉత్పత్తి 6 శాతం పడిపోయే అవకాశం ఉందని థాయ్లాండ్ ప్రభుత్వం తెలిపింది.వ్యవసాయ మంత్రిత్వ శాఖ అంచనాల ప్రకారం, అకాల వర్షాలు, రుతుపవనాలలో జాప్యం కారణంగా అంతకు ముందు సంవత్సరం కంటే దాదాపు 4 శాతం పడిపోవచ్చు. జూన్ నుండి సెప్టెంబర్ వరకు రుతుపవనాలు ఆశించినంత సత్ఫలితాలు ఇవ్వలేదు. ఐదేళ్లలో అత్యంత బలహీనమైన వర్షపాతం నెలకొందని తెలిపారు. 800 మిలియన్లకు పైగా ప్రజలకు ఉచిత ఆహార కార్యక్రమం ద్వారా ప్రయోజనం చేకూర్చేందుకు అవసరమైన స్టాక్ అందుబాటులో ఉన్నాయనని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి అన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలకు కొద్ది రోజుల ముందే ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలు బలం చేకూరుస్తున్నాయి.ఆహార మంత్రిత్వ శాఖల ప్రతినిధి మాట్లాడుతూ ప్రభుత్వం ఆహార ధరలపై నిరంతరం నిఘా ఉంచుతుందని, వినియోగదారులతో పాటు రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సరైన సమయంలో ఎగుమతులపై తగిన నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. ఈ విధానం ద్వారా ప్రపంచంలోని అత్యధిక జనాభా కలిగిన భారతదేశంలో డబ్బులు లేని పేదవారికి ప్రయోజనం చేకూరుస్తుంది. భారత్ ఎగుమతులను నిలిపివేసిన కారణంగా.. సెప్టెంబరులో ఫిలిప్పీన్స్లో బియ్యం ద్రవ్యోల్బణం 14 సంవత్సరాల గరిష్ట స్థాయికి పెరిగింది. అంతేకాకుండా ఇండోనేషియా, నైజీరియా, పశ్చిమ ఆఫ్రికాలో కూడా దీని ప్రభావం తీవ్రంగా పడింది. పశ్చిమాఫ్రికాలో ప్రధాన ద్రవ్యోల్బణం 26.7 శాతం పెరగడంతో ఈ నెలలో వార్షిక ఆహార ద్రవ్యోల్బణం 30.6 శాతానికి పెరిగిందని చెబుతున్నారు ఆ దేశ ప్రతినిధులు.

## రాజస్థాన్ లో భర్తల కోసం భార్యల ప్రచారం

జయభేరి, జైపూర్, నవంబర్ 20:

రాజస్తాన్లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. గెలుపే లక్ష్యంగా పైచేయి సాధించేందుకు అభ్యర్థులు పడరాని పాట్లు పడుతున్నారు. ప్రచారపర్వంలో కేవలం అభ్యర్థులు మాత్రమే కాకుండా వారి కుటుంబసభ్యులు సైతం ప్రజల మద్దతు కూడగట్టుకొనేందుకు ఇల్లిల్లూ తిరుగుతున్నారు. దక్షిణ రాజస్తాన్లోని ఉదయ్పూర్తో పాటు మేవాడ్, వగడ్ ప్రాంతాలలోని రాజ్సమండ్, చిత్తోడ్గఢ్, దుంగార్పూర్, బాన్స్వాడా, ప్రతాప్గఢ్లోని 28 అసెంబ్లీ స్థానాల్లో పోటీలో ఉన్న అభ్యర్థుల్లో ఏడుగురికి ఇద్దరు భార్యలున్నారు. వారంతా భర్తల గెలుపు కోసం ప్రచారంలో బిజీగా ఉన్నారు.ప్రతాప్గఢ్లో బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులకు ఇద్దరేసి భార్యలున్నారు. ఈ అభ్యర్థుల భార్యలిద్దరూ ఇటీవల జరిగిన కర్వా చౌత్ పండుగను కలిసి ఉత్సాహంగా జరుపుకున్నారు. అంతేగాక ఇటీవల దాఖలు చేసిన నామినేషన్ పత్రాల్లోనూ ఈ ఏడుగురు అభ్యర్థులందరూ తమ ఇద్దరు భార్యల గురించి పేర్కొన్నారు.వీరిలో ఉదయ్పూర్ జిల్లాలోని వల్లభ్నగర్ అసెంబ్లీ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థి ఉదయ్లాల్ డాంగి, ఖేర్వారా నుంచి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ దయారామ్ పర్మార్, ఝాడోల్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి హీరాలాల్ దరంగి, ప్రతాప్గఢ్ జిల్లాలోని ప్రతాప్గఢ్ అసెంబ్లీ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థి హేమంత్ మీనా, కాంగ్రెస్ అభ్యర్థి రాంలాల్ మీనాల భార్యలు పోలింగ్ తేదీ సమీపిస్తుండడంతో ప్రజల మధ్యకు వెళ్లి తమ తమ భర్తలకు అనుకూలంగా మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తున్నారు.అంతేగాక వగడ్ ప్రాంతంలోని బాన్స్వాడా జిల్లా గర్హి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థి కైలాశ్ చంద్ర మీనా, ఘటోల్ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి నానాలాల్ నినామాకు కూడా ఇద్దరేసి భార్యలు ఉన్నారు. హిందూ వివాహ చట్టం ప్రకారం ఒక వివాహం మాత్రమే చెల్లుబాటు అయినప్పటికీ, రాజస్తాన్ గిరిజనులలో బహుభార్యత్వం ఆచారం ఇప్పటికీ కొనసాగుతోంది.

# జయభేరి సినిమా

# పారిజాత పర్వం



చైతన్య రావు, సునీల్, శ్రద్ధా దాస్, మాళవిక సతీశన్ ప్రధాన పాత్రలలో వనమాలి క్రియేషన్స్ బ్యానర్ పై సంతోష్ కంభంపాటి దర్శకత్వంలో మహీధర్ రెడ్డి, దేవేష్ నిర్మిస్తున్న హిలేరియస్ క్రైమ్ కామెడీ ఎంటర్ టైనర్ 'పారిజాత పర్వం'. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం టైటిల్ లుక్ పోస్టర్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ రోజు మేకర్స్ 'పారిజాత పర్వం' ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్ చాలా ఇంట్రెస్టింగా వుంది. పోస్టర్ లో చైతన్యరావు చేతిలో గన్ తో షాకింగ్ గా చూస్తూ కనిపించారు. 'కిడ్నాప్ ఈజ్ ఏన్ ఆర్ట్' అనే ట్యాగ్ లైన్ వున్న పోస్టర్ లో చైతన్య తో పాటు సునీల్, శ్రద్ధా దాస్, మాళవిక సతీశన్, వైవా హర్ష, శ్రీకాంత్ అయ్యంగార్ డిఫరెంట్ లుక్స్ లో కనిపించడం చాలా క్యురియాసిటీని పెంచింది. త్వరలోనే మేకర్స్ కాన్సెప్ట్ టీజర్ ని విడుదల చేయనున్నారు. బాల సరస్వతి కెమరామెన్ గా పని చేస్తున్న ఈ చిత్రానికి 'రీ' సంగీతం అందిస్తున్నారు. సశాంక్ వుప్పుటూరి ఎడిటర్ గా ఉపేందర్ రెడ్డి ఆర్ట్ డైరెక్టర్ గా పని చేస్తున్న ఈ చిత్రానికి అనంత సాయి సహ నిర్మాత. తారాగణం: సునీల్, శ్రద్ధా దాస్, చైతన్య రావు, మాళవిక సతీశన్, వైవా హర్ష, శ్రీకాంత్ అయ్యంగార్, సురేఖ వాణి, సమీర్, గుండు సుదర్శన్, జబర్దస్త్ అప్పారావు, టార్జాన్ , గడ్డం నవీన్, తోటపల్లి, మధు, జబర్దస్త్ రోహిణి.



# యానిమల్ ట్రైలర్ నవంబర్ 23న విడుదల

రణ్బీర్ కపూర్ హీరోగా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న యాక్షన్ సాగా 'యానిమల్' ట్రైలర్ రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ వచ్చింది. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ఒక ఇంటెన్స్ ఇమేజ్ ని షేర్ చేస్తూ ట్రైలర్ రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేశారు. ప్రేక్షకులు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్న వైల్డ్ రైడ్ 'యానిమల్' ట్రైలర్ నవంబర్ 23న విడుదల కానుంది. దర్శకుడు షేర్ చేసిన ఫోటోలో రణబీర్ కపూర్ చిత్రంలోని తన పాత్రలో టెర్రిఫిక్ గా కనిపించారు. ఈ ఇంటెన్స్ విజువల్ అభిమానుల అంచనాలు మరింతగా పెంచింది. ట్రైలర్ అనౌన్స్ మెంట్ పోస్టర్ పై అభిమానులు చాలా ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. "ఒకే ఫ్రేమ్లో లెజెండ్స్" అంటూ తమ తమ ఉత్సాహాన్ని వ్యక్తం చేస్తున్నారు. మేకర్స్ ఇప్పటివరకు విడుదల చేసిన యానిమల్ ప్రీటీజర్, టీజర్, పాటలు.. ప్రతి ప్రమోషనల్ కంటెంట్ సినీ ప్రేక్షకులను ఎంతగానో ఉత్సాహపరిచింది. ఒక్కో ప్రోమో సినిమాకు సంబంధించిన విభిన్న కోణాలను ప్రజెంట్ చేసింది. మరో 3 రోజుల్లో విడుదల కానున్న ట్రైలర్ నెక్స్ట్ లెవల్ లో ఉండబోతుంది. 'యానిమల్'లో రణ్బీర్ కపూర్ కు జోడిగా రష్మిక మందన్న కథానాయికగా నటిస్తుంది. అనిల్ కపూర్, బాబీ డియోల్, త్రిప్తి డిమ్రీ ఇతర ప్రముఖ తారాగణం. ఈ చిత్రాన్ని భూషణ్ కుమార్ & క్రిషన్ కుమార్ టిసిరీస్, ప్రణయ్ రెడ్డి వంగా భద్రకాళి పిక్చర్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మించాయి. ఈ చిత్రం డిసెంబర్ 1న హిందీ, తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం 5 భాషల్లో గ్రాండ్ గా విడుదల కానుంది. తారాగణం: రణబీర్ కపూర్, అనిల్ కపూర్, రష్మిక మందన్న, బాబీ డియోల్, త్రిప్తి దిమ్రీ

# డిసెంబర్ 1న ఉపేంద్ర గాడి అడ్డా విడుదల



కంచర్ల ఉపేంద్ర హీరోగా, సావిత్రి కృష్ణ హీరోయిన్ గా, ఆర్యన్ సుభాన్ ఎస్.కె. దర్శకత్వంలో ఎస్. ఎస్.ఎల్.ఎస్. (SSLS) క్రియేషన్స్ పతాకంపై కంచర్ల అచ్యుతరావు నిర్మించిన "ఉపేంద్ర గాడి అడ్డా" చిత్రం డిసెంబర్ 1న విడుదల కానుంది. తెలుగు నిర్మాతల మండలి అధ్యక్షులు, తెలుగు ఫిలిం ఛాంబర్ కార్యదర్శి కె.ఎల్.దామోదర్ ప్రసాద్ ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, "సాధారణంగా చిత్రపరిశ్రమలోని వాళ్లు అయినా కొత్తగా పరిశ్రమలోకి వచ్చినవాళ్లు అయినా తమ కుమారులను హీరోలుగా పరిచయం చేస్తూ, ఒకే ఒక్క సినిమాను చేస్తుంటారు. ఆ తర్వాత వాళ్లు బయటి నిర్మాతల సినిమాలను చేయడం చూస్తున్నదే. నిర్మాత కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ, "తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ , హిందీ భాషలలో డిసెంబర్ 1న ఈ సినిమాను భారీగా విడుదల చేయబోతున్నాం. మా బ్యానర్ లో మేము వరుసగా తీస్తున్న సినిమాలను ప్రతీ నెలా ఒకటి చొప్పున విడుదల చేయబోతున్నాం. ఎన్నో ఏళ్లుగా విశాఖపట్నం లో మా ట్రస్ట్ ద్వారా ఎన్నో సంక్షేమ సేవా కార్యక్రమాలు చేస్తున్నాం. మేము తీస్తున్న సినిమాల ద్వారా వచ్చే లాభాలను కూడా ప్రజా సేవా కార్యక్రమాలకు వెచ్చించదలచుకున్నాం" అని అన్నారు. హీరో కంచర్ల ఉపేంద్ర మాట్లాడుతూ.. "కొత్తగా పరిచయం కాబోతున్న నన్ను హీరోగా పెట్టి, మా నాన్న ఐదు సినిమాలు ఒకేసారి తీస్తుండటం నా అదృష్టం. తప్పకుండా నా ప్రతిభను నిరూపించుకుంటాను. ఒక కొత్త హీరో ప్రేక్షకులకు దగ్గరయ్యే అన్ని అంశాలు ఇందులో ఉన్నాయి" ' అని అన్నారు. దర్శకుడు ఆర్యన్ సుభాన్ ఎస్.కె. మాట్లాడుతూ , "మాస్, ఎంటర్టైన్ మెంట్ వంటి అంశాలకు సందేశాన్ని మిళితం చేసి, ఈ సినిమాను తీశాం. సోషల్ మీడియా నేటి సమాజాన్ని ఎంతగా ప్రభావితం చేస్తుందో తెలియంది కాదు. దానివల్ల చెడు మార్గాన్ని ఎంచుకోకుండా, మంచిని పెంపొందింపజేస్తే, సమాజం మరింత వికాసవంతం అవుతుందన్న పాయింట్ ను ఇందులో చూపించాం" అని అన్నారు. హీరోయిన్ సావిత్రి కృష్ణ మాట్లాడుతూ, తన కెరీర్ మలుపునకు ఈ సినిమా ఎంతగానో దోహదం చేస్తుందన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు.



# 'G2'లో బనితా సంధు

అడివి శేష్ అప్ కమింగ్ మూవీ G2 కోసం అభిమానులను చాలా ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు. ఫస్టుక్ ఈ సినిమా పై అంచనాలు పెంచింది. తాజాగా ఈ చిత్రంలో హీరోయిన్ ని అనౌన్స్ చేశారు. గూడాచారి 'G2' లో అడివి శేష్ కు జోడిగా బనితా సంధు నటిస్తోందని మేకర్స్ తెలియజేశారు. G2.. మేజర్, కాశ్మీర్ ఫైల్స్, కార్తికేయ 2 మేకర్స్ నుంచి వస్తున్న యాక్షన్ స్పై థ్రిల్లర్. ఇలాంటి ప్రతిభావంతులైన నటీనటులు స్టార్ కాస్ట్ లో చేరడంతో చిత్రం బిగ్గెస్ట్ ఎంటర్ టైనర్ అవుతుందని హామీ ఇచ్చింది. అక్టోబర్, సర్దార్ ఉదమ్ వంటి చిత్రాలతో బాలీవుడ్లో మంచి పేరు తెచ్చుకుంది బనిత. అంతేకాదు, ఆమె ప్రస్తుతం హిందీ, ఇంగ్లీష్, పంజాబీ పరిశ్రమలలో పని చేస్తున్నారు. G2 లో సరికొత్త పాత్రలో ఆమెను చూడటానికి అభిమానులు ఉత్సాహంగా వున్నారు. దీని గురించి బనితా మాట్లాడుతూ.. ఇది నా మొదటి పాన్ఇండియా చిత్రం. ఇటువంటి అద్భుతమైన, విజనరీ టీమ్తో కలసి పని చేయడం చాలా ఆనందంగా వుంది. ఇది నేను ఇంతకు ముందు చేయని భిన్నమైన పాత్ర. ప్రేక్షకులు నన్ను పూర్తిగా కొత్త అవతార్లో చూడబోతున్నారు. దీని కోసం ఎదురుచూస్తున్నాను. ఈ సినిమాలో పని చేయడం క్రియేటివ్ గా చాలా ఆనందాన్ని ఇస్తోంది" అన్నారు. అడివి శేష్ మాట్లాడుతూ.. G2 వరల్డ్ కి బనితాను హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నాను. అద్భుతమైన కొలాబరేషన్ కోసం ఎదురు చూస్తున్నాను" అన్నారు. వినయ్ కుమార్ సిరిగినీడి దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, ఎకె ఎంటర్టైన్మెంట్స్ పతాకాలపై టిజి విశ్వ ప్రసాద్, అభిషేక్ అగర్వాల్ ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com